జమీన్ రైతు

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి 58 సంచిక 10
6-3-1987
శుక్రవారం
20 పైజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ 'ఛేర్' ఎవరిది?

రాముడిదా? నారసింహుడిదా?

జిల్లా ప్రజాపరిషత్తు ఛేర్మన్ కుర్చీ ఎవరిది? కాంగ్రెస్ కోదండరాముడిదా లేక తెలుగు నారసింహుడిదా? ఈ ప్రశ్నకు ఈరోజు (6 తేదీ) సూటిగా సమాధానం చెప్పడం దుస్సాహసమే అవుతుంది! అయినా మండలాలలో వున్న పరిస్థితులనుబట్టి సాధారణంగా అందుకొనివున్న ఎన్నికల వాతావరణాన్నిబట్టి వూహించుకోవడం కష్టమైనా అసాధ్యమేమీ కాదు.

ఏ పార్టీకి ఎన్ని మండలాలు వస్తాయి అనేదానిమీద ఛేర్మన్ అభ్యర్థుల గెలుపు ఓటములు సాధారణంగా ఆధారపడి వుంటాయి కాని అది సరైనసూచనకాదు; వివిధ మండలాలలో పార్టీ అభ్యర్థుల మధ్య వచ్చే తేడాలనుబట్టి జయాపజయాలను అంచనా వేయవలసి వుంటుంది. అంటే ఏ పార్టీకి అత్యధిక మెజారిటీ యిచ్చే మండలాలు ఎన్ని ఎక్కువగా వుంటాయో జిల్లాప్రజాపరిషత్తు ఆపార్టీ అభ్యర్థి గెలుస్తాడని చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఆ విధమైన అంచనాకు అవకాశం వుందా? ఏ పార్టీకి ఏ మండలంలో ఎంత మెజారిటీ వస్తుందో వూరూరు వాడ వాడల్లో తిరిగే ఏ నాయకుడైనా చెప్పగలడా? తాను ఎంత మెజారిటీతో గెలవగలనో చెప్పగలిగిన అభ్యర్థి ఒక్కరైనా వున్నారా? పెద్ద మెజారిటీతో గెలుస్తామని, తక్కువతేడాతో గెలుస్తామని ఎవరైనా చెప్పగలరుగాని ఖచ్చితమైన ఓట్ల వ్యత్యాసాన్ని చెప్పలేరు; ఈనాడు ఆ విధంగా చెప్పగలిగినపరిస్థితికూడాలేదు.

వాస్తవాలు మీముందు వుంచుతున్నాము- పాఠకులే సరైన నిర్ణయానికి రావచ్చు!

మొదటిది ఏ పార్టీకి ఎన్ని మండలాలొస్తాయి? రోజురోజుకు మారుతున్న పరిస్థితుల్లో ఈ ప్రశ్నకు సమాధానం సులభమూ కాదు; సరిగాకూడా వుండదు. ఈ రోజు (6 తేది) అంచనాకు అటుఇటుగా మారిపోవచ్చు. రాజకీయేతర వర్గాల సమాచారం ప్రకారం మొదట్లున్న పరిస్థితి ఈనాడు మారిపోయింది. తొలుత తెలుగుదేశానికి 26, కాంగ్రెస్ 20 మండలాలు రావచ్చునని ఈ వర్గాల అంచనాలు. ఇప్పుడు అది ఇటు, ఇది అటు మారిన సూచనలు కనపడుతున్నాయని ఆవర్గాలు వెలిబుచ్చాయి. ఆ వర్గాలు వెలిబుచ్చిన మరొక అభిప్రాయంకూడా ఆసక్తిదాయకంగా వుంది. పార్టీ విద్రోహ కార్యకలాపాలు కాంగ్రెస్ కంటే తెలుగుదేశంలో చాలాఎక్కువని వారి సమాచారం. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే కాంగ్రెస్ కు సంబంధించి ఒక్క పొదలకూరులో తప్ప ఇంకెక్కడా చెప్పుకోదగ్గవి లేవని; తెలుగుదేశానికి జిల్లావ్యాప్తంగా వున్నాయని ఆ నిష్పాక్షిక వర్గాల అభిప్రాయం. జిల్లా ప్రజాపరిషత్తు ఛేర్మన్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థికే విజయావకాశాలు ఎక్కువని, కాని మెజారిటీ పెద్దగా వుండకపోవచ్చునని ఆ వర్గాల అభిప్రాయం. ఈ రాజకీయేతర వర్గాలు వెలిబుచ్చిన అభిప్రాయంకూడా 6 తేది నాటి పరిస్థితేగాని, 11 తేది నాటిది కాదనేది గమనించాలి!

ఒక కాంగ్రెస్ ముఖ్యుడు తమకు 31 మండలాలు రావచ్చునని అంచనా వేశారు. ఒక తెలుగుదేశం పెద్దనాయకుడు తమకు 35 మండలాలు రాగలవని వెలిబుచ్చారట. ఆ నాయకుడు 35 మండలాలు రాగలవని చెప్తూనే, తమకు ఎక్కువ అనుకూలంగా వున్నదనుకున్న ప్రాంతంలో ఇప్పుడు పరిస్థితులు మారాయన్నారట. అంటే మునుపటి అనుకూలత ఇప్పుడు లేదని ఆయన భావమున్న మాట వాస్తవంగా వుంటుందనుకున్న ప్రాంతంలో పరిస్థితి ప్రతికూలమైనదంటూనే తమకు 35 మండలాలు రాగలవనే అంచనా ఎంత వాస్తవికమైనదిగా వుంటుందో వూహించుకోవచ్చు. జి. ప్ర.

— కొరవ 11 వ పేజీలో

స్వయంగా రాలేకపోతున్నందుకు మన్నించండి-

నన్ను మీ స్వంతమనిషిగా, మీలో ఒకడిగా భావించండి!



నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నాను. ఇందిరమ్మపై అభిమానంతో ఆమె దీన జనోద్ధరణా సిద్ధాంతాలపై ఆకర్షణతో *1978* నుంచి కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఏ పదవీ కోరలేదు. చేపట్టలేదు. జిల్లా కాంగ్రెస్ సంఘం సమష్టి నిర్ణయాన్ని శిరసావహించి ప్రజాసేవా రంగంలో తొలిసారిగా పాదం మోపుతున్నాను.

ప్రకృతి వైపరీత్యాలతో అణగారిపోతున్న గ్రామీణ ఆర్థికరంగం, అభివృద్ధి అన్న పదమే తెలియని పట్టణ పారిశ్రామిక రంగం, బడులులేని ఊళ్లు, భవనాలు లేని బడులు, దారి డొంకలులేని పల్లెటూళ్ళు, త్రాగే నీళ్లకోసం మైళ్లు నడవవలసిన పరిస్థితులు, ఛిన్నాభిన్నమౌతున్న నీటిపారుదల వ్యవస్థ... అసంఖ్యాకమైన ఈ సమస్యల పరిష్కారానికి, నెల్లూరుజిల్లా సర్వతోముఖాభివృద్ధికి రాజకీయాతీతంగా కృషి సల్పాలనే దృఢ సంకల్పంతో, దీక్షతో పట్టుదలతో మీ ముందుకు వస్తున్నాను.

ఈ సందర్భంగా ప్రతి ఓటరునూ స్వయంగా కలవాలని, ప్రతి ఒక్కరితో నా మనసులోని భావోద్వేగం విప్పిచెప్పాలని వుంది. కాని సమయం చాలడంలేదు. పోలింగు తేది అతి సమీపంలో వున్నందువల్ల వ్యవధి దొరకడంలేదు. కాబట్టి, జిల్లా ప్రజలందరూ ఈ విన్నపాన్నే నా వ్యక్తిగత విజ్ఞప్తిగా భావించి ఆదరించాలని, మీలో ఒకడిగా నన్ను స్వీకరించి మీ సేవాభాగ్యం కల్పించాలని వేడుకుంటున్నాను.



పోలింగ్ తేది 11-3-1987



జె. కె. రెడ్డి

నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్

కాంగ్రెస్ అభ్యర్థి

జమీన్‌రైతు

రెండు బడ్జెట్‌లు

రైల్వే బడ్జెట్‌గాని, సాధారణ బడ్జెట్‌గాని ఈసారి మామూలు మనిషి గుండెలు బాదుకునేటు కాకుండా కాస్త కనికరం చూపినట్లుగానే వున్నాయి. అంటే తెలిసి చెల్లించవలసిన పన్నుల పెంపకం లేదు; తెలియకుండా నెత్తినపడే భారం సంగతి వుండనే వుంటుందనుకోండి!

సాధారణ బడ్జెట్ ఈసారి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీది. పూర్వం ఆయన తాత పండిట్ నెహ్రూ, తల్లి ఇందిరాగాంధీ కూడా తమతమ హయాములలో ఒక్కసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు; ఆ సాంప్రదాయం తప్పిపోకుండా రాజీవ్‌కు కూడా సంక్రమించింది! రాజీవ్ గాంధీ బడ్జెట్‌లో కొత్తపన్నులు 514 కోట్ల రూపాయల మేర ఆదాయం వచ్చేవి మాత్రమే: కాని గుండెలు గుభేలు మనిపించేది అలవిగాని లోటు: 1987-88 లో ఆ లోటు 5688 కోట్లు! కొత్తపన్నులు, అధికలోటు వుంటే సామాన్యుని రెండు చెంపలు వాయించినట్లుగా వుంటుంది: ఇప్పుడు ఒక్కదెబ్బే; అది కాదు- గూబ గుయ్‌మనేదే!

గతసంవత్సరం, అంటే 1986-87 లో 3650 కోట్లు లోటుండగలదని ఆశించారు: కాని సంవత్సరాంతమయ్యేసరికి అది 8283 కోట్లకు పెరిగికూర్చున్నది; అనుకున్నదానికంటే 4635 కోట్లు అదనం! అనూహితమైన వ్యయం నెత్తినపడినా లోటు అంచనాకు రెట్టింపుకంటే ఎక్కువ అయిందంటే, ఖర్చు అదుపు ఆజ్ఞ లేకుండా మితిమీరి జరిగివుండాలి: లేదా ప్రజలు గాభరాపడకుండా, ప్రతిపక్షాలు ఆగంచేయకుండా వుండడానికి ప్రారంభంలో లోటును తక్కువగా చూపివుండాలి!

ఈ సంవత్సరం, అంటే 1987-88 సంవత్సరానికి బడ్జెట్ అంచనాప్రకారం లోటు 5688 కోట్లు; చివరికవచ్చేసరికి ఆ లోటు ఏ పదిపన్నెండువేల కోట్లకు పెరిగినా ఆశ్చర్యంలేదు. లోటు ఇంత ఎక్కువగా చూపబడుతున్నది దేశరక్షణ వ్యయంలో లోటును పెంచుతున్నారని ఆరోపించలేము; దేశం ఇంటా బయటా అనేక సమస్యలను ఎదుర్కోవలసివస్తున్నది. దేశభద్రతకు, దేశసమైక్యతకు వెనుకముందు చూడకుండా ఎంతైనా ఖర్చుపెట్టవలసివస్తున్నది; ఆ వాస్తవాన్ని కాదనలేము. కారణం ఏదైనాకావచ్చు ఇంతపెద్ద లోటును కొత్తపన్నుల ద్వారానో, మరేమార్గానో పూడ్చుకుంటే ద్రవ్యోల్బణంహెచ్చి సామాన్యప్రజల బ్రతుకు మరింత దుర్భరం కాదా? ఇప్పటికే డబ్బుకు విలువలేకుండా పోయింది; వస్తువుల ధరలు రాకెట్ వేగంతో పెరిగిపోతున్నాయి: అవినీతిపరులో, అధికలాభాల ఆసాములో, ధనాఢ్యులో తప్ప, పరిమిత ఆదాయంగల నెలజీతగాళ్ళు తదితరుల బ్రతుకులు భారమైపోతున్నాయి! నల్లధనాన్ని నిర్దాక్షిణ్యంగా కఠినచర్యలతో వెలికితీసి, ద్రవ్యోల్బణాన్ని అరికట్టగలిగితేతప్ప కొత్తపన్నులు వేయలేదనే సంతోషం వుండదు.

కొత్తగా వేసిన 514 కోట్ల రూపాయల పన్నులుకూడా సామాన్యుణ్ణి బాధించేవికావు; అతనికి భారమయ్యేవికావు. పొడవు సిగరెట్టుకాల్చే బడాస్వాములు, కన్నులపండుగా కలర్ టి. వి. లు పెట్టుకొనే పెద్దవారు ఈ బరువు మోయవలసివస్తుంది; దానికి ఎవ్వరూ చింతించబనిలేదు. ఆదాయపుపన్ను పరిమితిని కనీసం ఇరవైనాలుగువేలకు పెంచివుంటే మధ్యతరగతివారికి న్యాయం చేసినట్లుగా వుండేది.

ఇక మాధవరావు సింధియా రైల్వే బడ్జెట్ మధురంగానే వుంది. ప్రయాణ చార్జీలు పెరగలేదు; సరుకుల రవాణా చార్జీలు ఎక్కువకాలేదు: ఎవరిమీదా బరువుపడలేదు; అయినా 69 కోట్లు మిగులు చూపబడింది, 8179 కోట్లు ఆదాయం; అన్నిరకాల మొత్తం ఖర్చులు 7555 కోట్లు.

రైల్వే బడ్జెట్‌లో సామాన్యుడు సాధారణంగా చూచేది చార్జీలు పెరగలేదుగదా అని; కొత్తరైళ్ళు, ఇతర సౌకర్యాలకు కేటాయింపులు వున్నాయా లేదా అనేది తర్వాతివిషయం. సింధియా బడ్జెట్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు కొద్దోగొప్పో కేటాయింపులున్నాయి. రైళ్ళలో కాస్త మెత్తని సీట్లు; వేచివుండడానికి యోగ్యంగా వుండే ప్లాట్‌ఫారాలు; ప్లాట్‌ఫారాలమీదగాని, రైళ్ళలోగాని సుమారు పాటి తిండి ఫలహారాల లభ్యత... ఇవి ప్రయాణీకులకు అవసరం. వీటికి రైల్వేవారు అత్యంత ప్రాధాన్యమివ్వడం అవసరం.

జమీన్‌రైతు

5-3-1937

పర్సుపెట్టెకు పసుపుపూజ

ఒక అమె గుడ్డూరు పోలింగులో పర్సుపెట్టెలో ఒకటిట జతవేసేదానికి ముందుగా పసుపుపూసి పూజించినది.

బుచ్చిలో రాళ్లవర్షం-

గోపాలరెడ్డికి ప్రమాదం తప్పింది

బుచ్చిపాడులు గోపాలరెడ్డిగారు తదితర కాంగ్రెసు అభ్యర్థులకు 28 తేది రాత్రి ఉత్సవం చేశారు మహా వైభవంగ!

ఊరుపువీధికి రాగానే రాళ్ళవర్షం కురిపించి ఒకరాయి గోపాలరెడ్డిగారి కణతకు సూటిగా విసరబడినది. ఒక అంగుళములో తప్పిపోయినది లేకున్న ప్రమాదకరముగు దెబ్బ తగిలి యుండవలసినది.

ఉత్సవములో మరికొంద[illegible] దెబ్బలు తగిలినవి. ఒకరిచేతి వ్రేళ్ళు విరిగిపోయినవి ఒకరి తలమీదమం[illegible]

[illegible] ఆ విషయమును [illegible] గమనించిన దుండగీడ్రు [illegible] ఈ రాళ్లవర్షము [illegible] ఊహింపబడియున్నది.

అఖండమైన నెల్లూరు జిల్లా

కాంగ్రెసు విజయము

తరతరములనుండి పాదుకొన్న జమీందారీ మహావృక్షమును [illegible] కూల్చి [illegible] పెకలింపగల్గి

50 ఏళ్ల క్రితం ఈ వారం

నంగులకు జిల్లా జమీన్ వ్యవసాయ కులము కార్మికులను అభినందించుచున్నాము [illegible] అదంతమైన దేశభక్తులు పేదవారైనను ధనసంబంధమైన పలుకుబడి లేకున్నను, విశేషము చెప్పింపకున్నను [illegible] ద్రోహంచేయు కుబేరులైన వపలింగ నోడింపగలరనుటకు నెల్లూరు జిల్లా యందలి విజయములు, ముఖ్యముగా శ్రీయుతులు బత్తెన పెరుమాళ్ళనాయుడు, అర్దెపూడి వెంకటరామయ్యరెడ్డి, ఒరుగంటి వెంకటసుబ్బయ్య, కమతం షణ్ముగంగార్ల గెలుపు ప్రబల నిదర్శనము. ప్రజాభిప్రాయములను త్రృణీకరించుట మహాప్రమాదమునకు ఎదురీదుటయని శ్రీ రామచంద్రారెడ్డిగారి ఓటమి స్పష్టపరచినది. [illegible] వలె కొట్టుకొనిపత్తుచున్న కాంగ్రెసు [illegible] ఉద్ధరించుట సామాన్యమని ఇతర పార్టీలవారు గ్రహించుట స్వరాజ్యపోరాటమును మరల మొదలిడినది.

-వెన్నెలకంటి రాఘవయ్య
గండవరపు హనుమారెడ్డి
జిల్లా కాంగ్రెసు కార్యదర్శి


భారత శాసనసభ్యుని అరెస్టు

బడ్జెట్టు రహస్యములు తెలుసుకొనుటకుగాను భారతప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శికి లంచమొసంగుటకు ప్రయత్నించెనను నేరమునకుగాను గతనెల 25 తేదిన రాయబహద్దూర్ భాగ్‌చంద్ సోనీగారు - భారత శాసనసభ్యుడు అరెస్టు చేయబడి జామీను మీద విడుదల చేయబడిరి.

మూడేళ్లకే పుట్టాయి-కుక్కమూతిపిందెలు!

కాంగ్రెస్‌తో 30 ఏళ్ళ తర్వాత ముక్కమూతి పిందెలు పుడితే, తెలుగుదేశంలో మూడేళ్ళకే ఆ విషపు దానిని సంభవిస్తున్నదా అనిపిస్తోంది తనబొమ్మ తగిలించిన కర్రను నిలబెట్టినా గెల్చి తీరుతారనే అహంభావంతో వున్నారు ఎన్టీ ఆర్ ప్రజలు గొర్రెలు కారన్న సత్యం ఆయన గ్రహింపుకు వచ్చినట్లులేదు.

జిల్లా ప్రజాపరిషత్ అభ్యర్థి ఎంపికలోనే తెలుగుదేశం చెప్పే మాటలకు చేసే చేతలకు ఎంత వ్యత్యాసం వుందో ప్రజలకు అర్థమైపోయింది. ధనవంతుల మోచేతిక్రింద నీళ్ళుత్రాగే దౌర్భాగ్యులు వీరని చెప్పనే అర్థమైపోయింది పార్టీ జెండాలు భుజం అరిగిపోయేట్లు మోసిన వారి తిరిగినవారికి టిక్కెట్ ఇవ్వనివ్వకుండా నిజంగానే ధనవంతులు అరగదీసుకున్న యల్లసిరి శ్రీనివాసులురెడ్డికి ద్రోహం చేశారు. తెలుగుదేశం ఎంత ధరకు విక్రయమై పోయిందన్న విషయం తెలిసిన



ఓటర్లు ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలి; చెప్పితీరాలి

గూడూరు -వై. కృష్ణారెడ్డి

పోస్టల్ బ్యాలట్ లేదనడం అన్యాయం!

ఇందరా, జిల్లాప్రజాపరిషత్ ఎన్నికలకు పోస్టల్‌బ్యాలట్ సౌకర్యం లేకుండా చేయడం అన్యాయం. ఎలక్షన్ విధి నిర్వహణలో వున్న ఉద్యోగులు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసివస్తుంది. వారందరికీ ఈ సౌకర్యం అత్యవసరం. రాజ్యాంగం ప్రకారం ప్రతివ్యక్తికి ఓటు హక్కు వుండితీరాలి. తెలుగుదేశం ప్రభుత్వం ఈ ఎన్నికలలోమాత్రం అది లేకుండా చేయబూనడం ఘోరమైన నేరం. ఉద్యోగులు తమకు వ్యతిరేకంగా ఓటు వేస్తారనే భయంతోనే ఈ అక్రమం చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు ఆలోచించి దేనినైనాసరే- ఈ సౌకర్యాన్ని పునరిద్ధరించడం అవసరం.

నెల్లూరు ఐ. వి. రఘురామమూర్తి

—కొరవ 12 వ పేజీలో

అల్లుళ్ళ గొంతు పిసకతామంటే...?

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు మొన్నటి నెల్లూరు జిల్లా పర్యటనలో విలేఖరుల ఎదుట చేసిన వ్యాఖ్యలు చదివి (ఫిబ్రవరి, 27) విస్మయం చెందాము. నారసింహారెడ్డి తప్పుచేస్తే ప్రజలు వీధిలోకి లాగి, గొంతుపిసికి చంపాలా? అదెక్కడి విడ్డూరమండీ! నారసింహారెడ్డి ఏమైపోయినా, ఆయనకు నష్టం ఏముంది? అదే తన కుమారులో, అల్లుళ్ళో వారుచేసే తప్పులన్నింటికి గొంతు పిసికి మని ప్రజలు ముందుకు వస్తే ఆయన ఒప్పుకుంటారా?

మేము - మీరు

అసలు ఎన్టీ ఆర్ ఆంధ్రరాష్ట్రాన్ని దేశాన్ని వదలిపెట్టి, స్వతంత్రరాజ్యంగా ప్రకటించి తప్పుచేసినవారిని గొంతుపిసికి చంపేందుకు ప్రజలకు శిక్షలు మంజూరుచేస్తే, బాగుంటుంది కదా! అల్లుడు కోర్టులకోసం, పోలీసులకోసం లక్షలు, కోట్లు ఖర్చు పెట్టవలసిన అవసరం తప్పుతుంది అతడున్నతో రూపాయలే మిగులుతాయి మరెన్ని ఓట్లు కొనవచ్చునేందుకు వీలు కలుగుతుంది

ఎంత దగుల్బాజీ వ్యక్తుల చేతికా రండి -మనల్ని పరిపాలించడానికి

నెల్లూరు -ఎస్. వి. ఎస్. రావు

కాంగ్రెస్ వాదులు కళ్లు తెరవాలి!

'తెల్లదొర సంబరమే' అని సినారె శీర్షికలో (ఫిబ్రవరి 27 తేది) మీరు చేసిన వ్యాఖ్య చాలా బాగుంది. ఏ పత్రికా సంపాదకుడూ ఇట్లా కాంగ్రెస్‌ను గురించి నిశితమైన, నిష్పాక్షికమైన విమర్శలు ఇటీవల కాలంలో చేయలేదు. దీనికి కాంగ్రెస్ అభిమానులుగా మేమెంతో గర్విస్తున్నాము.

కాంగ్రెస్ వాదులలో అన్నదమ్ముల వలె సౌహార్దభావం, సమైకత రావాలని మీరు ఆకాంక్షించడం ప్రస్తుత అవసరాలకు తగినట్లుగావుంది. కాంగ్రెస్ మిత్రులు ఈ వ్యాఖ్యలు, విమర్శలు సహృదయంతో స్వీకరించి, పాత వైషమ్యాలు

—కొరవ 12 వ పేజీలో

అప్పుకట్టిన రైతుకు అపరాధం- ఎగవేసినవాడికి బహుమానం!

సహకార సంస్థలలో రుణాలు తీసుకున్న రైతులకు వడ్డీ మాఫీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల అప్పుకట్టిన రైతులకు చిల్లిగవ్వ మేలు జరగడంలేదు. 1987 జూన్‌లోగా అప్పు కడితే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అప్పటికే కట్టిన రైతులకు వడ్డీ తిరిగిఇస్తామని పత్రికా ప్రకటన లిచ్చింది.

ఇది విజ్ఞమనినమ్మిన పిచ్చి రైతాంగం ఎంత వంచనకు గురైందో చెప్పలేము. ఎప్పుడో క్రితమో అప్పులు తీసుకుని, ఎగేసి నిందారిగా తిరుగుతున్న రైతులకుమాత్రం ఇది వరప్రసాదమే. అసలుకు రెండింతలు మూడింతలుగా వడ్డీలు పెరిగిపోయి, కట్టాలన్నా కట్టలేని పరిస్థితికి చేరుకున్నవారు, అసలు మాత్రం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. కానీ, బ్యాంకు హెచ్చరికలు లెక్కచేయక, వరుసగా ఎప్పటికప్పుడు వడ్డీలు మాత్రం కనా కష్టంగా కట్టుకుంటూ వస్తున్న అమాయక రైతులుమాత్రం ఈ మాఫీవల్ల ఏ ప్రయోజనం పొందలేక పోతున్నారు.

అంతేగాదు, 1986 సంవత్సరం జూలై 1 తేది తర్వాత అప్పు తీసుకున్న రైతులకు కూడా వడ్డీలో ఎలాంటి మాఫీ లభించదట.

అంటే ప్రభుత్వం నిజాయితీపరులైన రైతులను మొట్టి, ఏ కారణంవల్లనో బ్యాంకు

వడ్డీ మాఫీ ఎవరికి లాభం?

అను దగాచేసినవారికి బహుమానాలు పంచిపెట్టున్నారన్నమాట

ఈ సందర్భంగా, శ్రీ కె. వి. రఘు రామమూర్తి నెల్లూరు రైతుసోదరుడి ఆవేదనను ఆయన మాటలతోనే చదవండి- "ప్రభుత్వం తాను ఇవ్వదలచుకున్న రాయితీలు, మాఫీలు అందరికీ ఇవ్వాలి. బకాయిపడ్డవారికి వున్న అర్హత సక్రమంగా చెల్లించే రైతులకు లేకపోవడం ఏమిటనుకు? గతంలో విద్యుత్ బిల్లుల విషయంలో కూడా ఇలాంటి విపరీత ధోరణినే అనుసరించింది ప్రభుత్వం. ఎందుకీ పుణ్యం మెలికలలో జి. ఓ. లు జారీచేస్తారు!"

ఒక్క రఘురామమూర్తేగాదు అందరి రైతుల ఆవేదనా ఇదే! ప్రభుత్వం ఈ పథకాన్ని రైతు సంక్షేమ పథకంగా భావించివుంటే, ఇటువంటి మెలికలు పెట్టి వుండదు; ఓటు సంక్షేమ పథకంగా రూపొందించబట్టే ఈ అవకతవకలు! ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాలు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులందరికీ ఈ ప్రయోజనం అందేటట్లు జి. ఓ. లో మార్పులు తెప్పించడం అవసరం. వాణిజ్య బ్యాంకుల దగ్గర తీసుకున్న సొసైటీలకూ ఇది వర్తింపచేయాలి! లేకుంటే ప్రభుత్వం చెప్పే మాటలన్నీ వట్టి నీటి మూటలే అనుకోవలసివస్తుంది.

జిల్లా వార్తలు

కలువాయి ఆస్పత్రి బాగా పనిచేస్తూందట!

కలువాయి హెల్త్ సెంటర్ సక్రమంగా పనిచేయడంలేదని రెండు వారాల క్రితం మేము వ్రాసిన వార్తపై కలువాయి గ్రామస్తుల సంతకాలతో వివరణ వచ్చింది. ఆస్పత్రికి "మెరిట్ సర్టిఫికేట్" ఇస్తున్నారు వీరు. డాక్టరు సిబ్బంది అందరూ బాగా పనిచేస్తున్నారని, తమకే ఇబ్బందీ లేదని వీరు చెప్తున్నారు. మంచిదేకదా!

అల్లూరు హరిజనవాడ నీటి కటకట

అల్లూరు హరిజనవాడలో మంచినీళ్లకు కటకటలాడిపోతున్నామని హరిజనులు చెప్తున్నారు. ఊరిబయట వుండే కోనేటి వాని దగ్గరకువెళ్ళి తెచ్చుకోవలసి వస్తుందట

ఈ ఎన్నికల సమయంలోనైనా వారి గోడు ఆలకించే నాథుండే లేడా?

అల్లూరు ఆస్పత్రి అన్నీ కొరతలే!

అల్లూరు ఆస్పత్రిలో అన్నీ కొరతలే అని రోగులు ఆరోపిస్తున్నారు. బ్రహ్మాండమైన భవనం, కావలసినంత ఖాళీస్థలం వున్నాయి ఆస్పత్రికి. అయితే మందు మాకులు మాత్రం వుండవట; త్రాగేందుకు నీళ్ళు కావాలన్నా ప్లాస్కులో తెచ్చుకోవలసిందేనట. ఆస్పత్రిలో వుండే కొళాయిల్లో బొట్టు నీళ్ళు రావడం లేదట. అడుగడుగుకూ ఒక లైటుంది కాని, ఒక్కటీ వెలగదట; ఫ్యాన్లున్నా తిరగవట. ఈ దుస్థితినుంచి ఆస్పత్రిని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాతరాజుపాళెం బస్సుగోడు

నెల్లూరుకు పాతరాజుపాళెంకు మధ్య బస్సు లేకపోవడంతో స్కూలు పిల్లలు.

—తరువ 16 వ పేజీలో

పినాకిని తీరం

ఆనాడు సంజీవరెడ్డి.. ఈనాడు రామారావు!

కలవారి గొంతులు కోయమని ముఖ్యమంత్రి శ్రీ రామారావు నెల్లూరు సభలో అన్న మాటలు విన్నప్పుడు ఒకనాడు శ్రీ నీలం సంజీవరెడ్డి నెల్లూరులో చేసిన ప్రసంగం జ్ఞాపకానికొస్తున్నది.

సంవత్సరం గుర్తులేదు; సందర్భమూ జ్ఞాపకంలేదు; ఒకసారి నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆవరణంలో జరిగిన సభలో శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, రామారావుగారివలె గొంతులు కోయమనలేదుగాని, ధనవంతుల జుట్టు కత్తిరించివేస్తానన్నారు. అంటే ఆ ధనికుల ఆటలు సాగవని, వారి తోకలు కత్తిరించివేస్తాననేది ఆయన భావంగా వుంటుంది. సంజీవరెడ్డిగారు ఆ హెచ్చరిక చేసినప్పుడు విద్యార్థిపు రాజకీయ వాది కాదు; ఉపముఖ్యమంత్రిగానో, ముఖ్యమంత్రిగానో వుండినట్లు జ్ఞాపకం.

ఆవేశంలో, ఉద్రేకంలో, తొందరపాటులో, చకచకపు మాటలలో, దురుసు ప్రవర్తనలో సంజీవరెడ్డిగారికి, రామారావుగారికి పోలికలున్నాయేమో అనిపిస్తుంది. గొప్ప లక్ష్యాలున్న కలిగినవారి తక్షణంగా మద్యపానమేదో నిషేధించినపుడు, సంజీవరెడ్డిగారు నెల్లూరు సభలో మద్యనిషేధాన్ని ధిక్కరించినవారిని తుపాకులతో కాల్చిస్తానన్నారు. మరొకసారి స్వర్గీయ ఏ. సి. సంజీవరెడ్డిగారికి ప్రజ్వారపు బట్టి పురమంతా పూలజల్లులతో ఊరేగించి నేటి స్వతంత్ర పార్కులో నిర్మించిన ప్రభుత్వ సభలో ఒకరకంగా బహుశా కె. వి. అల్లూరు సత్యనారాయణగారని గుర్తు- ఏ. సి. సుబ్బారెడ్డి మీద అవిశ్వాసం వెంటనే సంజీవరెడ్డిగారు తన ఉపన్యాసంలో తొక్కముక్కలని అన్నారు. సంజీవరెడ్డిగారి మాటలు, చైతన్య గరుకుగా, దురుసుగా, అహంభావ పూరితంగా వుంటాయి. అయితే ఆయన అల్లుడు-కొడుకులతో అవినీతికరంగా రాజ్యం చేయలేదు కాబట్టి అడుగున పడిపోకుండా అత్యున్నత స్థానాన్ని అలంకరించాడు. అవేశ్యతోకాదు వేదికమీద శ్రీరంగనీతులు వల్లించి రహస్యంగా గుడిసెల్లో దూరినవాడు కాదు.

రామారావుగారు నిజమైన ఆవేశంతో, ఉద్రేకంతో పేదప్రజల పట్ల నిజాయితీ కారుస్తున్నారనుకోవడం అత్యాశ అవుతుంది. అవి హృదయాంతరాళంనుండి వచ్చేవి కాదు; వాలుక కొనసుంచి వెలువడే కావరభరిత కపటపు పలుకులు; సినిమా నటన, సినిమా డైలాగులు! కలవారి గొంతులు కోయమని ముఖ్యమంత్రిగా అంత నిర్దాక్షిణ్యంగా చెప్పగలిగినమాట అన్నారంటే ఓట్ల కక్కుర్తికోసం, పేదవారిచేత చప్పట్లు కొట్టించుకోవడం కోసంకాక నిజంగా భాగ్యవంతుల తలలు నరకమనడం ఆయన ఉద్దేశ్యంగా వుంటుందా? వుండదనికే అవకాశం వుందా? కలవారి పీకలు కోయవలసివస్తే

—తరువ 16 వ పేజీలో

In the Court of the Prl.D.M. Adoni

E. P. No. 148/84 in O. S. No. 237/72

State Bank of India suing by the Branch Manager at Adoni. -Decree-Holder

M. Basavaraj Gowd & another -Judgement-Debtars

The decree-holder in the above E. P. has brought to sale your properties describedin the schedule and the sale is posted to 25-3-1987. in the above Court between 10-30 A. M. to 5-00 P. M. Intending bidders may come and bid in the auction.

SCHEDULE

Description of Mortgaged praperty
Property belonging to Lakshmamma

a) Lands situate in the Reg. Dist. of Kurnool and Reg. Sub. Dist of Kosigi and in the village of Urukunda in Adoni taluk.

Sy. Nos.	Extent	Market Value	Amin's Value
176-B	8-51 acres	Rs. 4 000/-	Rs. 13,000/-
1 7	5-84 ,,	Rs. 2,000/-	Rs. 14,000/-
178-B	3-03 ,,	Rs 1,000/-	Rs. 5,000/-

with all trees therein.

b) House situate in the Reg- Dist. of Kurnool and Reg. Sub. Dist. of Kosigi and in the village of Urukunda doors facing east and bounded as follows :

BOUNDAR'S :-
East : Rastha; West : Open space;
North : Thippaladeddi Eranna's house;
South : Lakshmamma's another house.

MEASUREMENTS :
East to West : 22 yards North to South:- 7½ yards.
Market Value :- Rs. 500/-
Amin's Value :- Rs. 5,000/-

M. AHMED BASHEER
Advocate for Decree-Holder

కోడవలూరు మండల ఓటరు మహాశయులకు మనవి




రానున్న మండల ఎన్నికలలో మన మండలానికి "తెలుగుదేశం" అభ్యర్థిగా పేద సాదల పెన్నిధి నా॥ నందమూరి తారక రామారావు గారు నన్ను ఎంపిక చేశారు. ఎన్నిక తేదీ మార్చి పదకొండు బుధవారం [11-3-87] ఆ రోజున మీ అత్యంత అమూల్యమైన ఓటును "సైకిల్" గుర్తుపై వేసి నా ఘన విజయానికి సహకరిస్తారని ఆశిస్తున్నాను. పేదవర్గాల సమస్యలు నివారణకూ, మన మండల అభివృద్ధికీ సేవ చేసే అవకాశాన్ని నాకు కలుగ చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
మీ భవదీయుడు.
కోడూరు శ్రీరంగారెడ్డి

కోడవలూరు మండల ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

మన మండల ప్రజాపరిషత్తుకు నా॥ యస్.టి.రామారావు "తెలుగుదేశం" అభ్యర్థిగా నిష్కపటానికి నిస్వార్థతకు నీతికి మారు పేరైన కోడూరు శ్రీరంగారెడ్డి గారిని ఎంపిక చేసినారు 11-3-87న మీ పవిత్రమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి ఘన విజయాన్ని చేకూర్చ ప్రార్థన.



'నువ్వా-నేనా'-వేడివేగం పుంజుకున్న పోటీలు

మండల ఎన్నికలకు సంబంధించి ఈ [illegible] విశేషం గిరిజన స్థానాలుగా [illegible] గిరిజన అభ్యర్థుల నామి [illegible] కోవూరు, [illegible] జనరల్ సీట్లు [illegible] అయ్యాయి. [illegible]

స్థానంగా ఉన్నప్పుడు అభ్యర్థిగా నిర్ణ యింపబడిన పొట్లూరు సుబ్రహ్మణ్యం తొలగింపబడి, జనరల్ అయిన తర్వాత శ్రీ సోమంతు రఘురామిరెడ్డి తె దే. అభ్య ర్థి గా నియమింపబడినాడు. దానికి నిరసనగా కోవూరులో కర్పూలంగాల దహనం జరి గింది. దానితో గాభరాపడిన జిల్లా మంత్రి రఘురామిరెడ్డిని తొలగించి అభ్యర్థిత్వం పాత సుబ్రహ్మణ్యాని కి కాకుండా కొత్తగా పిచ్చుక రమణయ్యకు ఇచ్చారు; దానికి

సమ్మకంగా నడపడం. తెలుగుదేశం ఇక జరగాల్సింది; కాంగ్రెస్ పోరంకోవసమైనా ఏకంగా వుంది.

ఇవన్నీ కాంగ్రెస్‌కు శుభసూచనలు. ఫలితాలు వాతావరణానికి తగినంత [illegible] వుంటాయో [illegible] వుంటాయో చూడాలి!

* * *

మండల ఎన్నికల ఉదారం వేడిని వేగాన్ని పుంజుకున్నాయి; పోటీ [illegible]

మాదనేని ప్రకారం కంటె కొదవలికిగాని, సుత్తి కొడవలికిగాని ఒక్క సీటు కూడా రాకపోవచ్చునిపిస్తుంది. బి జె పి కి మాత్రం వస్తే ఒకటి రావచ్చు.

* * *

మండలాల పరిస్థితులను సంక్షిప్తంగా పరిశీలిస్తాము—

తన 'ఇఫ్' అంటున్నారు, కాని తె దే యువజన గ్రద్దగుంట హరిజనుని అభిప్రాయం ఇది; "తె దే. అభ్యర్థి

పెద [illegible] సానుభూతి ఏర్పడిందని అక్కడి [illegible] తెలుగుదేశం. శ్రీ వేనాటి మునిరెడ్డి అభ్యర్థిత్వమూ అంత ఫలితైందికాదు కాంగ్రెస్‌లో నిర్ణయాలు [illegible] నెల్లూరి ఎక్కువైతే చెప్ప లేముకాని, తెలుగు వేణుగోపాలరెడ్డికి కాంగ్రెస్ ఎక్కువేమోనని పిస్తుంది.

దొరవారి సత్రానికి కాబోయే దొర

ఎన్టీఆర్ పర్యటనానంతరంకూడా
మార్పులేని కాంగ్రెస్ అనుకూల పవనాలు!

ఎం. వి. నారాయణరెడ్డి
(సూళ్ళూరుపేట - కాంగ్రెస్)

తంతు అంతా 4 తేదీకి పూర్తి అయి, ఆ రెండు మండలాల పోలింగ్‌మాత్రం 14 తేదికి వాయిదా వేయబడింది.

ఆ రెండు జనరల్ సీట్లుగా [illegible] కటించబడినా, కాంగ్రెస్ మాత్రం తన పాత గిరిజన అభ్యర్థులు తిరువీధి రాములు (కోవూరు) మాచారపు రామయ్య (నెరవ వాడ) గార్లనే జనరల్ సీట్లకు కూడా తన అభ్యర్థులుగా ఖాయం చేసింది. తెలుగు దేశం మాత్రం అభ్యర్థులను మార్చి అభాసుపాలైంది. కోవూరులో గిరిజన

నిరసనగా ఆ మండలంలోనే మరొకచోట పచ్చజెండాల బ్యానర్ల అంకారదహనమట! విడవలూరుకు మాత్రం తెలుగుదేశం గిరి జన అభ్యర్థిని మార్చి ఊటుకూరు సర్ పంచ్, రాజకీయాలలో కనుమరుగై వుం డిన శ్రీ రామిరెడ్డి కృష్ణారెడ్డిని నియమిం చింది.

ఈ వారంలో చెప్పుకోదగిన మరొక విశేషం తెలుగుదేశం మహా నాయకుడు, ముఖ్యమంత్రి శ్రీ రామారావు పర్యటించి పోయిన తర్వాతకూడా జిల్లాలో కాంగ్రెస్ అనుకూల పవనాలలో మార్పులేక పోవడం, వాతావరణం కాంగ్రెస్‌కు అను కూలంగా మారడం విచిత్రంగానేవుంది.

పై రెండిటికంటే ఆశ్చర్యాలలో ఆశ్చర్యం కాంగ్రెస్ నాయకులు ఏకో

న్మఖంగా పెద్ద మండలాలలో నువ్వా నేనా అన్నట్లుగావుంది. అయితే కాం గ్రెస్‌కు ఖచ్చితంగా [illegible] గలవని చెప్ప గలిగినన్ని సీట్లు తెలుగుదేశానికి లేవా అనిపిస్తుంది. తెలుగుదేశం అభ్యర్థులు ధనం వెదజల్లుతున్నారు. కాంగ్రెస్ అభ్య ర్థులు నిధులులేక నిర్వేదంలో వున్నారు. అతిశయోక్తి కానో, దురుద్దేశంతోనో చెప్పే మాట కాదిది; ప్రత్యక్షంగా కనబడు తున్న సత్యం.

ఒక్క తెలుగుదేశమేకాదు కష్టజీవుల పార్టీలుకూడా తక్కువగా ఖర్చు పెడు తున్నట్లులేదు వ్యాన్లు, జండాలు, తోర ణాలు వగైరా చూచినపుడు అటువంటి అభిప్రాయం కలుగుతున్నది. బి జె పి. ప్రచారం నిశ్శబ్దంగావుంది, ప్రస్తుత

బొమ్మల మందిరం. జనన వర్తుడు మనెయ్య ఇద్దరూ కాపులూను కాపురస్థులు కావడంవల్ల. తె. దే. అభ్యర్థిమీద విము ఖత ఎక్కువగావుంది కాంగ్రెస్ అభ్యర్థి గురుమూర్తికి పాండురంగారెడ్డి, మద్దు కృష్ణ మొదలియార్, వేనాటి ముద్దుకృష్ణా రెడ్డి ప్రభృతులంతా పట్టుదలగా [illegible] న్నారు గెలుపు అవకాశాలు కాంగ్రెస్ అభ్యర్థికే ఎక్కువ"

సూళ్ళూరుపేటలో అంతిమ విజయం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బద్దెపూడి వేణు గోపాలరెడ్డిదేనని తాజా అంచనా. కోట పోలూరు వగైరా ఏడుగ్రామాలు వేణు గోపాలరెడ్డికి అనుకూలంగా మారాయట; ఆ మార్పు అతని విజయానికి దోహద కారి అంటారు. పైగా వేణుగోపాలరెడ్డి

యం. వెంకట్రామరెడ్డి
(కలిగిరి - కాంగ్రెస్)

ఎవరో స్పష్టంగా చెప్పలేకున్నారు. [illegible] కాంగ్రెస్‌కు [illegible] తెదేకు రత్నయ్య అభ్యర్థులు గెల్చినా ఓడినా బావ మరుదులే; పార్టీలే భిన్నం.

పెళ్ళకూరు, నాయుడుపేట, ఓజిలి కాంగ్రెస్‌వేనని గట్టిగా వినబడుతున్నది. చిట్టమూరులో నాయుడుగారి పరిస్థితి అనుకున్నంత అనుకూలంగా లేదట. వాకాడు అప్పటివరకు కాంగ్రెస్‌దేనని కాంగ్రెస్‌వారి విశ్వాసం. ఓజిలి మీద తెలుగుదేశం ఆశ వదులుకోవచ్చునని పరి

—తరువ 14 వ పేజీలో

ఆనంవారికి సున్నా చుట్టారు- కాంగ్రెస్‌కు సులభం చేశారు!

★ కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి సర్వజనామోదం- కౌన్సిలర్లలోనే గందరగోళం!

★ ఆనంవర్గం ఎటుచేస్తుంది?

★ ఫోటోకార్డులు- కాంగ్రెస్‌కే పేచీ!

మునిసిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణలకు ఈరోజే (6 తేదీ) ఆఖరు: ఈ ఎన్నికలపట్ల జనంలో వున్న ఆసక్తిని చాటేదైన నామినేషన్ల సంఖ్యే ప్రతిబింబిస్తూంది. 414 మంది పోటీలు 44 కౌన్సిలర్ పదవులకోసం ఎగబడ్డారు; 28 మంది ఏకంగా ఛైర్మన్ గిరీకే దా

కాంగ్రెస్ చంద్రయ్య

వేశారు. నామినేషన్ల చివరిరోజు మునిసిపల్ ఆఫీసు ఆవరణ అభ్యర్థులు, వారి వందిమాగధ బృందాలతో కిటకిటలాడిపోయింది. కొత్తసినిమా నేం టిక్కెట్లు కున్నంత రద్దీ ఏర్పడింది. గడువులోపల ఈ నామినేషన్లన్నీ స్వీకరించలేక పోవడంతో, వీరందరినీ ఒక గదిలో పెట్టి బంధించి అర్ధరాత్రివరకు తత్రాణాలిసుకోవలసి వచ్చింది.

నామినేషన్ల సంఖ్యలోనేగాదు, అవి తెల్లారేదాకా పోవడంలోకూడా ఈసారి రికార్డ్ సృష్టించింది నెల్లూరు. 64మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. వీరిలో కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థులుకూడా వుండటం ఇంకా విడ్డూరం.

కౌన్సిలర్ పదవులకు నామినేషన్లు ఒక ప్రహసనం కావటానికి ఉభయపార్టీ నాయకుల అసిర్ధతు వైఖరికూడా ఒక కారణం మనిపిస్తుంది. ఛైర్మన్ అభ్యర్థి

★ మునిసిపల్ ఎన్నికల చిత్రం ★

ఎంపికను రెండు అధిష్ఠానవర్గాలూ ఒక్క మొక్కలో తేల్చిచెప్పేసినతర్వాతే, స్థానిక నాయకులుమాత్రం అడిగినవారందరికీ తలవూపి, తంటాప్పి కొనితెచ్చుకున్నారు. కె. వి. సుబ్బారెడ్డిగారి నామ్రుదవల్ల కాంగ్రెస్ విషయంలో ఈచికాకు మరింత ఎక్కువగావుంది. యూత్ కాంగ్రెస్ జాబితా దీనికి అదనం. సాయంత్రానికి గానీ పరిస్థితి స్పష్టంకాదు.

ఛైర్మన్ అభ్యర్థిత్వం విషయంలో ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు ఆనంవారిని నమ్మించి, మాటతప్పారు మునిసిపాలిటీకి ప్రత్యక్ష పద్ధతిలో పార్టీ టిక్కెట్‌పై ఎన్నిక జరుగుతుందన్న విధానం అమలులోకి వచ్చినదాని వివేకానందరెడ్డికి తెలుగుదేశం అధిష్ఠానవర్గం మాట ఇచ్చింది. ఆనంవారిపై ప్రేమతో కానీ ఓడిపోయే స్థానం ఎవరికిస్తే ఏమి అన్న ధోరణిలో ఈ వాగ్దానం జరిగిందని అందరూ అనుకున్నారు. జానికి తగినట్లే వివేకకూడా కౌన్సిలర్ల అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రతిదీ సిద్ధం చేసుకుని రెడీ అయ్యారు. అయితే 1 వతేది వేకువన ఎన్నాగాతు వినతువాత రెవాల్ గెస్టుహౌస్‌కు వివేకను పిలిపించుకొని పిల్చి దాపరికం లేకుండా చెప్పారట; ధాపీగా కూడా కట్టుకుని పీటలమీద కూర్చున్నతర్వాత పెండ్లి తప్పిందని చెప్పినట్లుంది పరిస్థితి. పైగా "రమేష్ రెడ్డిని గెలిపించి తీసుకరావాలన్న" ఆదేశం జారీచేశారట

పార్టీ! ఒక మునిసిపాలిటీని త్యాగం చేయడానికికూడా సిద్ధమై, వివేకానందరెడ్డిని వెనక్కి పంపడానికి 'ఎమ్మె'పై అన్నకు గల పుత్రవాత్సల్యంకంటే నల్లపరెడ్డి, పాపిరెడ్డి ద్వయం పట్టుదలే కారణమంటారు. రామకృష్ణరెడ్డ్యాదులు తనపై తిరగబడటానికి వివేకానందరెడ్డే కారణమని క్రుద్ధులై వుండిన రెవిన్యూమంత్రి తన కసి ఇట్లా తీర్చుకున్నట్లున్నారు.

ఒకవ్యక్తి, స్వంత కసితో పార్టీని బలిచేయడంవల్ల కోపోద్రిక్తులైన ఆనంవర్గం మొత్తం తొలిరోజే 'సహనం' ప్రకటించింది. అయితే ఆ వసరసమయంలో అందరూ తనను ముంచినా, రామనారాయణరెడ్డి ముఖ్య పత్తుందనే

తెలుగుదేశం రమేష్

భయంతో వివేకానందరెడ్డి వివేకంతో వారిని శాంతపరచినట్లున్నారు. రాజకీయాలలో కొందరేవ్వరూ బలిపశువులే.

కాంగ్రెస్ విషయానికొస్తే, కలవకూరు చంద్రశేఖరరెడ్డి అభ్యర్థిత్వం సర్వజనామోదంపొందింది. కె.వి.సుబ్బారెడ్డి తప్పలను, పొరపాట్లను, అహంభావాన్నికూడా హరించివేయగల సౌమ్య మనస్తత్వం, సర్వజనప్రియత్వం చంద్రశేఖరరెడ్డిలో వుండటంతో, కాంగ్రెస్‌లోని ప్రత్యర్థి వర్గాలూ ఈ ఎంపికను వ్యతిరేకించకుండా ఆమోదించాయి

పౌరసమితి విషయం- మొదటినుంచి డాక్టర్ మధుసూదనశాస్త్రిగారే అభ్యర్థి అన్నారు; చివరికొచ్చేసరికి ఆ ముళ్ళ కిరీటం గండవరపు సీతారామరెడ్డి తలను అలంకరించింది. వ్యక్తిగతంగా మంచి పేరుతప్ప, వ్యవస్థీకృతమైన బలం లేకపోవడంతో ఆయన అభ్యర్థిత్వం పెద్దగా గుర్తింపు పొందలేకపోతున్నది.

• • •

అభ్యర్థిత్వాల సంగతులు చెప్పుకోవడం తప్ప, జయాపజయాల మాట్లాడుకోను ఇది సమయంకాదు. పోలింగుకు ఇంకా రెండువారాల దూరంలో వుంది. ఈ మధ్యలో ఏ మార్పులు జరిగినా ఆశ్చర్యం లేదుకదా!

అయితే కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకోన్ముఖంగా ప్రచారం ప్రారంభిస్తే తెలుగుదేశంలో

—కొరవ 11 వ పేజీలో





విడవలూరు మండల ఓటర్లకు

* విజ్ఞప్తి *

పోలింగు తేది
14-3-87

అంధ్రుల అభిమాన నాయకుడు, తెలుగుదేశం పార్టీ
శ్రీ యన్.టి. రామారావుగారు బలపరచిన అభ్యర్థి

రామిరెడ్డి కృష్ణారెడ్డిగారికి



సైకిలు గుర్తుపై
మీ ఓటు ముద్రవేసి అఖండవిజయం
చేకూర్చ ప్రార్థన.

విడవలూరు మండల తెలుగుదేశం అభిమానులు.





గూడూరు రూరల్ మండల ఓటర్లకు

విజ్ఞప్తి

మన ఆరుకోట్ల ఆంధ్రుల ఆభిమాన నాయకుడు
తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మన ముఖ్యమంత్రి
శ్రీ నందమూరి తారకరామారావు బలపరచిన గూడూరు రూరల్ మండల
తెలుగుదేశం అభ్యర్థి, యువకుడు, ఉత్సాహవంతుడు
మండలాభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేయగలవాడు

చేవూరు విజయమోహన్‌రెడ్డి ఎం.ఎ.

ఎన్నిక తేది
11-3-87

గారికి సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన
ఓటు ముద్రవేసి విజయం చేకూర్చండి

- K. S.



కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో కీచులాటలు!

కోరి కొరివితో తలగోక్కున్నారు!

నెల్లూరు మునిసిపాలిటీ కాంగ్రెసు కౌన్సిలర్ల ఎంపిక, చివరి నిముషంలో మరింత గందరగోళం, అయోమయ పరిస్థితి సృష్టించింది. గడువు ఆఖరు క్షణంలో ముగుస్తుందనగా అభ్యర్థుల జాబితాను రూపొందించటానికి కె. వి. సుబ్బారెడ్డిగారు అనిర్వచనీయ పార్టీ ప్రతిష్ఠకే భంగకల్గించేరీతిలో వ్యవహరించింది. ఈ వ్యవహారశైలి దానికి అయినట్టా సరిదిద్దుకుంటారో వేచి చూడాల్సిందే!

నామినేషన్ల ఉపసంహరణల గడువు ఇక ఐదు నిముషాలలో ముగుస్తుందనగా, కె. వి. సుబ్బారెడ్డిగారి టిక్కెట్ల ధ్రువీకరణ పత్రాలు కమీషనరుకు సమర్పించారు. అంటే అంతవరకు ఆయన ఒక నిర్ణయానికి రాలేకపోయారన్నమాట. అప్పటికే, టిక్కెట్ల పంపకంలో సుబ్బారెడ్డిగారికి, యూత్ కాంగ్రెస్ మధ్య జరుగుతుండిన రాజీ సంప్రదింపులు విఫలమైనాయి. వారు ముందుగానే వెంగళరావునుంచి ఆఖరుకు అభ్యర్థుల పేర్లతో ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకుని వుండినారట. వాటిని వెంటనే కమీషనరు చేతికి ఇచ్చేశారు. అంటే ఆయా స్థానాలలో కాంగ్రెసుకు ఇద్దరిద్దరు తయారైనారన్న మాట. వీరిలో ఎవరికి టిక్కెట్ ఖాయం చేయాలనే విషయంలో కమీషనరు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. ఫలితం-అయోమయ పరిస్థితి! మునిసిపల్ ఆఫీసు కాంగ్రెసులోని ఉభయవర్గాలతో కిటకిటలాడిపోయింది; రభసరభసగా తయారైంది. చివరకు సుబ్బారెడ్డి అభ్యర్థులకే టిక్కెట్లు ఖాయంచేశారు.

సుబ్బారెడ్డిగారు పెద్దమనసు చేసుకుని సర్దుకొని పోయివుండినా, యూత్ కాంగ్రెస్ యువనాయకులు విశాల దృక్పథంతో పార్టీ శ్రేయస్సును ప్రధానంగా భావించి వుండినా ఈ సిగ్గుచేటు పరిస్థితి తప్పి వుండేది. పర్యవసానం మీదంగా జరిగిన

చంద్రశేఖరరెడ్డి ఎంపికవల్ల టౌన్‌లో కాంగ్రెసుకు కల్గిన ప్రతిష్ఠకు ఈ రభసతో మచ్చ ఏర్పడింది.

ఎంతవరకు నిజమో కాని, కె. వి. సుబ్బారెడ్డిగారి ఇంటినుండి మునిసిపల్ ఆఫీసుకు వెళ్ళేలోగానే "మాఫర్‌ఫేర్మన్" కొన్ని మార్పులు చేశాడని వదంతి వాదావాలగైదు వార్డులకు సుబ్బారెడ్డి నిర్ణయించిన అభ్యర్థుల పేర్లు కొట్టివేసి, కొత్త పేర్లు వ్రాశారట. అది సుబ్బారెడ్డి శిబిరంలోనే తీవ్రమైన అసంతృప్తికి, ఆలజడికి దారితీసింది. కనుక్కున్న ఆశావహులు కొందరు అభ్యర్థులు ఉపసంహరించుకోలేక స్వతంత్రులుగా మిగిలిపోవలసివచ్చింది; మరికొందరు తెలియక టిక్కెట్ ఇచ్చినవారు ఉపసంహరించుకోవడం జరిగినట్టుంది. ఈ అసంతృప్తి శిబిరాలందరూ అనేకులు సుబ్బారెడ్డి ఇంటిపైకే పోయారట.

మొత్తంమీద ప్రశాంతంగా వుండే కోనేరులో రాయి విసిరి అలజడి సృష్టించినట్టయింది. కార్యకర్తల మనసులలో అనవసర కోపోద్రేకాలు, మనస్తాపాలు కల్గించారు. అది రేపటి ఎన్నికలలో ప్రభావం చూపకుండా వుండటానికి కాంగ్రెసువాదులు చాలా కష్టపడవలసి వుంటుంది. ★

'పర్సు' ప్రభావమే అధికం?

కావలి మునిసిపాలిటీలోని 28 వార్డులకు 168 మంది నామినేషన్లు వేశారు; అందులో 14 మంది స్క్రూటినీలోనే ఎగిరిపోయారు. ఛైర్మన్ పదవికి ఆరు నామినేషన్లు పడ్డాయి. విత్‌డ్రాయల్స్ తర్వాత నాలుగు నిలువవచ్చునని అంచనా.

జనత అభ్యర్థి శ్రీ ఎం. మాధవరావు పేరుతోడా బ్యాలట్ పేపరులో వున్నప్పటికీ, అసలు పోటీ తెలుగుదేశం ప్రభాకరనాయుడు, కాంగ్రెస్ పెంచెం రవీంద్రనాథ్‌ల మధ్యే వుంటుంది.

కావలి పురపాలక సంఘం

మూడేళ్ళ ఎదురుచూపు తర్వాత ప్రభాకర నాయుడికి దొరికిన తొలిపదవి అవకాశం ఇది. దాక్టరుగా ఎంతమంది పేద, స్నేహ సౌశీల్యతను సంతరించుకున్నారో, రాజకీయ నాయకుడిగా అంత వివాదాస్పదుడు, పలువురి అసూయకు పాత్రుడు అయ్యారు. పార్టీ కంటే 'పర్సే' ఆయన అనుపాలత.

కాంగ్రెస్ అభ్యర్థి పెంచెం నరేంద్రనాథ్‌లో పేరుపొందిన స్వాతంత్ర్య సమరయోధుని కుటుంబీకుడు; రాజకీయానుభవశూన్యుడు. యానాదిరెడ్డి ఆయన వెనుక వున్నా! ఆర్థికంగాకూడా బలహీనుడే!

డబ్బు ప్రభావం చూసుకుంటే, పోటీ రంజుగానే వుండబోతుందన్నకర.

రంగంలో నలుగురు

కావలి మునిసిపల్ ఎన్నికలలో విత్‌డ్రాయల్స్ తర్వాత రంగంలో నలుగురు అభ్యర్థులు నిల్చారు. పెంచెం రవీంద్రనాథ్ (కాంగ్రెస్), డాక్టర్ ప్రభాకర నాయుడు (తె దే) ఎం. మాధవరావు (జనతా), ఎస్. సుశీలానందమేరి (స్వతంత్రురు).

28 వార్డులలో 84 మంది అభ్యర్థులు కౌన్సిలర్ పదవులకు పోటీ పడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి
సహకార సమాఖ్య లిమిటెడ్

నోటిఫికేషన్

నెం. 3264/D/86/జె. డి. 3-3-87

సింగరేణి కాలరీస్‌నుండి కొనుగోలు చేయబడిన బొగ్గు (సుమారు 60 టన్నులు) నెల్లూరు డెయిరీకి లారీలద్వారా రవాణా చేయుటకు గుర్తింపబడిన లారీ యజమానులనుండి సీలు వేయబడిన కొటేషన్లు కోరబడుచున్నవి.

-: నిబంధనలు :-

1. ప్రతిరోజు/లారీకి సుమారు 10 టన్నులు రవాణాచేయవలెను. నెల్లూరులో డిపార్టుమెంటువారి సమక్షములో తూయబడి మరియు ఖాళీ బండ్లను వారి సమక్షంలోనే తూచి డైరీలో చూపిన ప్రదేశమున దించవలెను.

2. రోజు టన్ను 1-కి ఎత్తుడు దించుడు కూలీతోసహా రవాణాచేయుటకు తెలుపవలెను.

3. కొటేషనుతో ధరావత్తు క్రింద రు. 5000/- లు పే ఆర్డరు మనేజింగ్ డైరెక్టరు ఎ.పి.డి.డి.సి.యఫ్ లిమిటెడ్ నెల్లూరువారిపేర పొంది జతపరచవలెను. అట్లు జతపరచని కొటేషనులు అంగీకరింపబడవు.

4. పర్మిట్ ఇచ్చిన నాటినుండి ఒకవారంలోపల వరకును రవాణా చేయవలెను. బొగ్గు నాణ్యతకు బాధ్యత వహించవలెను.

5. కొటేషనులు 12-3-87 మ. 2 గం. వ స్వీకరింపబడును. అదేరోజు సా. 4 గం. లకు కొటేషనుదారుల సమక్షమున తెరువబడును.

కొటేషను తారీఖు పొడిగించుటకుగాని; ఎటువంటి కారణము తెలుపకయే నిలిపివేయుటకుగాని క్రింద సంతకదారునికి సర్వహక్కులుగలవు.

-జాయింట్ డైరెక్టర్ (డి.డి.)

అసలు పోటీ నాయకులమధ్యనే!

గూడూరు గెలిచిన రెండు స్థానాలు. ఐనా ఛైర్మన్ బాగోదేవారి సంఖ్య ఐదుకి పెరిగింది. విత్‌డ్రాయల్స్ తర్వాత ఎందరు మిగులుతారోమరి. టౌనులోని 28 వార్డులకు 198 మంది నామినేషన్లు వేశారు.

తెలుగుదేశం ఈసారి మహిళా అభ్యర్థిని ఎంపిక చేసుకున్నది. సి.హెచ్. పద్మావతి అనే ఇంటర్మీడియట్ విద్యార్థినిని నిలబెట్టారు. ఆమె భర్తకు దూరంగా వున్న వివాహిత స్త్రీ అట. ఇంటిపేరు, వయస్సులు వ్రాయడంలో తప్పు దొర్లిందట. దాన్ని కాంగ్రెసువారు ఎత్తి చూపారుగాని అధికారులు పట్టించుకోలేదట. తర్వాత కులసర్టిఫికేట్ సమర్పించడంలోనూ అరగంట జాప్యం జరిగిందని, కమీషనరుగారు రెవిన్యూ మంత్రికి జడిసి ఆ ఆలస్యాన్ని క్షమించివేశారని తెలుస్తోంది.

అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ ఆవుల ఆదిశేషయ్య నిలబడుతున్నారు. అభ్యర్థులు ఎవరైనా నిజానికి పోటీ జరగబోయేది నల్లపరెడ్డి, నేదురుమల్లిల మధ్యనే. వారిద్దరూ మండలం ఎన్నికల్లో తీవ్రంగా తలపడుతున్నారు. అది పూర్తిగానే ముఖాముఖి తలపడి అంతు తేల్చుకోబోతారు.

పోటీ ఇద్దరిమధ్యే

గూడూరు మునిసిపల్ ఛైర్మన్ ఎన్నిక ముఖాముఖి అయింది. ఉపసంహరణ గడువు తర్వాత రంగంలో ఇద్దరు అభ్యర్థులు మిగిలారు. వారు సిహెచ్. పద్మావతి (తెలుగుదేశం), ఆవుల ఆదిశేషయ్య (కాంగ్రెస్).

28 వార్డులలో 102 మంది అభ్యర్థులు కౌన్సిలర్ పదవులకు పోటీపడుతున్నారు. కాంగ్రెస్ - 28; తెలుగుదేశం-25; మార్క్సిస్టులు-3; సి.పి.ఐ-4 స్థానాలకు పోటీచేస్తున్నారు. తక్కిన వారందరూ స్వతంత్రులే! ★

నెల్లూరు చుట్టుపట్ల విలేకరుడు

ఖేర్జు అభ్యర్థులు పదిమంది

...లో మిగిలిన కేర్పుర్ పదవికి 10 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కొందరు నామినేషన్లు ఉపసంహరించుకోగా మిగిలిన అభ్యర్థుల వివరాలివి:

కందుకూరు చంద్రశేఖరరెడ్డి (కాం) శాశ్వపాల రవిచంద్ర (తెలుగుదేశం) నందవరపు సీతారామిరెడ్డి (సోషలిస్టు) రాచం శేషయ్య (స్వ) పి. ఆనందరావు (స్వ) బిల్లాదాను (స్వ) వి. మల్లికార్జునం (స్వ) ము షాకేహుసేన్. (స్వ) తుమ్మల రామచంద్రారెడ్డి (స్వ)

చిరమన రాజీనామాలు

చిరమన తెలుగుదేశం నాయకులు శ్రీ కంచెర్ల శేషయ్యనాయుడు అనుచరవర్గంతో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా పేట మండలంలో కాంగ్రెస్ బలం పెరుగుతుంది అంటున్నారు.

కోవూరు, విడవలూరు జి. ప్ర. ప. ఓటింగు

పై రెండు మండలాలకు 14 తేదీ పోలింగు జరగవలసి ఉండగా జిల్లా ప్రజాపరిషత్తు మాత్రం 11 తేదీననే పోలింగు జరుగుతుంది.

మరణం

'పత్రిమెంటు' పత్రిక సంపాదకుడు శ్రీ శ్రీ శ్రీనివాసులు (38) 3 తేది గుండెపోటుతో హఠాత్తుగా అకాలమరణానికి గురైనారు. ఆతని కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	నీళ్ళ లేవు
సర్వేపల్లి	3 5 అ.
నెల్లూరు చెరువు	12 9 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి)	1800-00
(క్రొత్తవి)	1450-00
ఐ. ఆర్. 20 (పాతవి)	1750-00
(క్రొత్తవి)	1450-00
మసూరి	1750-00

★

Succession Certificate

It is hereby noticed that 1) Smt Krishnaveni w/o. Late Kuppa Swami Naidu. 2)K.Narayanaswami Naidu 3) K. Jayamma partners of Late Kuppa Swami Naidu has filed Succession O. P. No. 4/87. before P. D. M., Chittoor and the same is posted to 12-3-87 for publication, If any one is having any objection they are entitiled to appear before P.D.M. Chittoor, on 12-3-87 at 10-30 a. m.

-T. Purushotham.
Advocate, Chittoor.

రంగంలో మిగిలిన కౌన్సిలర్ అభ్యర్థులు

(నెల్లూరు మునిసిపాలిటీలో నెల్లూరు మునిసిపాలిటీలో వివిధ డివిజన్లకు కౌన్సిలర్ అభ్యర్థుల వివరాల జాబితా)

1

మట్టపు మాధవరావు (కాం) షేక్ గౌసమొహిద్దీన్(తె.దే) సుంకర చెన్నయ్య (పో.స) తురగా సుబ్బారావు, పి. వివేకమ్మ, షేక్ జబ్బార్.

2

షేక్ మాబూషా (కాం.), పాకం రామయ్య (సి పి ఎం) తుమ్మల శ్రీనివాసులు (పో. స), కందల నరసింహారావు షేక్ చాంద్‌బాషా.

3

ఆంపోలి దశరథకుమారి(తెదే) స్వర్ణ వాణిదేవి (పో.స.),

4

వాగారపు రవణయ్య (కాం), సంక్రాంతి కళ్యాణం (తె. దే.), వివేకం రామరాజు (పో. స.) కె. వి. ఎల్. నరసింహారావు

5

అంధ్యం మల్లికార్జునరావు (కాం), చిలక శ్రీమన్నారాయణ (తె.దే), రవ్వ సత్యనారాయణ (పో. స)

6

పేరూరి నరసింహులు (కాం) గుండ్లపల్లి తల్పసాయి (తె దే), అరువ్వల వెంకట సుధాకర్ వెన్నెలకంటి సుబ్బరామయ్య, పులి మి మాలకొండారెడ్డి, బందారు వెంకయ్య, పాదర్తి ముక్కాల శెట్టి (బిజెపి), మర్దండి శ్రీనివాసులు, సముద్రాల వెంకటేశ్వర్లు

7

గొర్ల వెంకటసుబ్బయ్య (కాం) షేక్ బాషా (సి పి ఎం) జొన్నలగడ్డ మోహనరావు.

8

కోటా లక్ష్మీకుమారి (తె దే) వి. సుబ్బన్నమ్మ (కాం)

9

తురావ్వరపు రమణమ్మ(కాం) రాయపు జగన్మోహనరావు (తె దే) తోగురు నారాయణస్వామి (పో.స) ఎంబేటి రమణయ్య రాయపు శివయ్య

10

పత్తి నరసింహం (కాం) ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి (తె. దే) బుస్త కూరు శ్రీనివాసులు.

11

కాయల సుందరరావు(కాం) వైరపోగు చినవెంకటయ్య (తె దే) దొంతల ప్రసాద్ నెల్లూరి వరనయ్య, పేనేటి దేవదాసు, మీదూరి రంగారావు. మాదారపు గోపి, రాయపు పెంచలయ్య, వాటంబేటి సుబ్బయ్య

12

చౌకిదర్ల ఫణీంద్రనాథ్ (కాం) కట్టంరెడ్డి చంద్రశేఖరరెడ్డి (సి పి ఎం) రాతపూటి కృష్ణప్రసాద్,

13

పల్లపురెడ్డి వెంకటకృష్ణారెడ్డి (కాం) పున్నం బసవయ్య (సి పి ఎం) గండి వెంకటసుశీల (బి జె పి) పందిళ్ళపల్లి అరుణ.

14

కాళహస్తి నాగయ్య (కాం) కొండా చినవెంకయ్య (సి పి ఎం)

15

నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కాం) మాదాల శ్రీమన్నారాయణ (సి పి ఎం) నెల్లూరు మదనమోహనరెడ్డి.

16

పూటుకూరు లక్ష్మయ్య(కాం) రాకాటి రమణయ్య (తె దే) బత్తా సురేంద్ర, నెలపూడి జయప్రకాశ్‌రావు

17

చిప్పకుల సహన (కాం) అరిగెల అంజమ్మ (సి పి ఎం) నర్తమూడి శీలావతమ్మ (పో స)

18

చక్రధరబాబు (కాం) సూరపనేని కొండమ్మ (తె దే) తనుపులేటి జండికావతమ్మ

19

కట్టా వెంకటయ్య (కాం) పోతురాజు పెదగంగయ్య (తె దే) దలంపర్తి వెంకయ్య (పో స) పొట్టూరు శ్రీనివాసులు పోటులూరి రామమూర్తి.

20

కిలారి వెంకటస్వామినాయుడు(కాం) నారు కృష్ణయ్య (సి పి ఎం) కరణం భాస్కర్ (బి జె పి) కోడూరు రవీంద్రరెడ్డి

21

వేణుబాక సుధాకరరెడ్డి(కాం) రుద్రరాజు వెంకటరాజు (తె దే) తురకా రామసుబ్బయ్య (పో స) వెంకారు రాఘవాచారి.

22

మల్లె బోయిన రాజయ్య (కాం) ఉదయగిరి నరసింహులుగౌడ్ (తె దే) దుద్దుల చక్రపాణి.

23

రాయపాటి జోసఫ్ (కాం) నాపూరు శైలేంద్రబాబు (తె దే) ఆరవ నాల కృష్ణయ్య. ఆవుల రాజరత్నం. పద్మా సుందరయ్య.

24

పసుపులేటి సుందరయ్య (కాం) కోడూరు వెంకటరాఘవరెడ్డి (తె దే) పల్లంరెడ్డి జనార్దనరెడ్డి. ఆంబటి వెంకటయ్య.

—కొరవ 11 వ పేజీలో

అభ్యర్థులు

(10 పేజీ తరువాయి)

25

గూడూరు భాస్కరరామిరెడ్డి (కాం) ఎం. చంద్రకుమార్ (తెదే), అల్లం గొంరెడ్డి, బిల్లి ఎల్లాల్, ఖమ్మం హైదర్షా, షేక్ కరీంబాషా, సయ్యద్ ఖలీల్‌బాషా, గొల్లా పీతయ్య

26

నాదెళ్ల చక్రయ్య (కాం) మందా రాజేశ్వరరావు (తెదే), ఎల్లయ్య రమణయ్య (బిజెపి), బట్టా సాంబశివరావు, బిల్లా రాము

27

పోలుబోయిన రమణయ్య (కాం), కాళహస్తి శరత్చంద్రరావు, (తెదే), గంగులు శేషగిరిరావు (బిజెపి) చిరమన కృష్ణయ్య (స్వ)

28

వెంకట మునుకృష్ణారెడ్డి (కాం) చాట్ల నరసింహారావు (తెదే) నెల్లూరు సుధాకర్ (బిజెపి), జి. మురళీకుమార్, నల్లా రెడ్డి నరేష్‌కుమార్,

29

ఎం.వి. బాబు (కాం) ఆకెగెల కోదండ రామయ్య (తెదే), పైలాపూరు రాఘవయ్య(స్వ) నీలా వెంకయ్య, నెల్లూరు సుందరరాజా.

30

పులిమి రత్నాకరరెడ్డి (కాం) పలుకూరు సుధాకరరెడ్డి (తెదే), తల్లా బన వయ్య (స్వ), కొల్లా రాధాకృష్ణారెడ్డి, మంగర విజయకుమార్.

31

కలపతూరు ప్రభాకర రెడ్డి (కాం) తిక్కవరపు పిచ్చిరెడ్డి (తెదే) వాకాటి సుధాకర్ (బిజెపి) పూనూరు అహల్యాదేవి, షేక్ మహమ్మద్‌బాషా, సయ్యద్ అబ్దుల్ ఖాదర్.

32

బి. గంగాధరరెడ్డి (కాం) కంచి సూర్యప్రకాశరావు (తెదే) బొమ్మిన నారాయణరావు (బిజెపి) ఇబ్రహీం షా మధుసూదనశాస్త్రి (స్వ) వేదం జానకిరామయ్య, తిరాయల కోటేశ్వరరావు, కామిని వెంకయ్య.

33

ఎం. పిచ్చిరెడ్డి (కాం) పత్తి రవీంద్రబాబు (తెదే) రేలా సుబ్బారావు, పోలి శర్మ మోహనరావు.

34

షేక్ పబి (కాం) అబ్దుల్ రహిమాన్ షేక్ (సి.పి.ఎం) దాడిశెట్టి పద్మనాభరావు (బిజెపి) నీలా వెంకయ్య షేక్ జానీబాషా.

35

నందగిరి జానకీరామారావు (కాం) పుట్టా బలరామిరెడ్డి (తెదే) తరుమూరి మునుస్వామి రెడ్డి, నేలూరు మహేంద్ర.

36

మహమ్మద్ తయ్యబ్ (కాం) ఖలీల్ అహమ్మద్ (తెదే) పొదలకూరి శ్రీనివాసరావు, సయ్యద్ కిందాని బాషా.

37

వేలూరు పెంచల నరసింహం (కాం) వేలూరు దశరధరామయ్య (తెదే) తంజావూరు నాగభూషణం (స్వ) రుద్రవరపు శేషయ్య (బిజెపి) వేలూరు మల్లికార్జున.

38

తిరుపతి నరసయ్య (కాం) కొండా పేరిస్వామి (బిజెపి) ఎ. ఆనందరావు, ఎరికపాటి భాస్కరరావు, కనగంటి కృష్ణయ్య, సయ్యద్ కరీంసాహెబ్, షేక్ రహిమాన్‌సాహెబ్, ఆర్. దాసింగ్

39

తిరుపాడూరి సాయిప్రకాష్ (కాం) షేక్ ఇబ్రహీం (సి.పి.ఎం) జానిరెడ్డి చిరంజీవి, కోట నారాయణస్వామి, పెనుగొండ పెంచలయ్య, సయ్యద్ మస్తాన్ అలి కన్యాపిగోటి (స్వ)

40

మారం దయాకరరెడ్డి (కాం) తతపల సుధాకర్ (సిపిఎం) కోపెర్ల సుబ్బయ్య, తర్లకొండ ఆనందరావు

41

దబ్బగుంట వెంకటసుబ్బయ్య(కాం) గునకల పురుషోత్తం (తెదే) కూరపాటి వెంకటకృష్ణకుమార్(స్వ) పి. అనేందా దారి, ఎ. యతిరాజు

42

నవకోటి నరసారావు (కాం) అరవ కళావతం (తె. దే) అరవ ఈశ్వరయ్య (స్వ) తేలే రాయప్ప, మీదూరి రంగారావు

43

డి. వెంకటాచలం (కాం) షేక్ అహమ్మద్ (తె. దే) కె. శరంరామయ్య, ఎం. సుబ్రహ్మణ్యం, సయ్యద్ మహబూబ్ బాషా

44

తమ్మారు జీవన వేణుగోపాల్(కాం) కందాల జయవర్మ (తె. దే) ఒటిలి సుబ్బన్న, కుసాకుల నాగయ్య, మాని శల వెంకయ్య (స్వ).

జిల్లా ప్రజాపరిషత్

(మొదటిపేజీ తరువాయి)

ఆ, తెలుగుదేశం అభ్యర్థి ముఖ్యులైన ఒకప్పటి నారసింహారెడ్డి యాశైనే ఆ మె జా రి టి తో గెలవగలదని మొదట అన్నారు: వెంటనే ఆరామిలోల్లో పాల రీసం చేసిపోయినట్లు. తర్వాత మెజారిటీతోఆయనా గెలుస్తాం అనుకుంటున్నా మని చెప్పసింధారు. నారసింహారెడ్డి విజయాని సినిమా కాంక్షించే మరికొ వ్వక్తిని ఆధిగతే తరిస్థితి అస్పష్టంగా వున్నదంటూ, షేమ విజయం పొంద గలమనేగదా అనుకుంటాం అనా రు తెలుగుదేశంవారి పైముగ్గిరి అభిప్రాయా లతో, అభిరుచి మిత్రుడికి వారినరాగి కొంతైనా దగ్గరగా వున్నదేమో నరిపి స్తున్నది.

ఒక కాంగ్రెస్ నాయకుడు 46 మం డి 31 మండలాలు రాగలవని చెప్పాన్నాము. మా ద్వారా పరిశీలనలో కాంగ్రెస్‌కు 26 నుండి 30 మండలాల వరకు రాగలవనిపిస్తున్నది. రాజకీయేతర వర్గాల అభిప్రాయంగా పేర్కొన్నామే, వారి అంచనాలో కాంగ్రెస్‌కు 28 వరకు రావచ్చునని, డిస్ట్రిక్టు కాంగ్రెస్ నాయకుని ఆధర్వా అవాస్తవిక దృష్టితో తాడింది కారనిపిస్తుంది.

ఒక జిల్లా ప్రజాపరిషత్తు ఎవరిది అంటే కాంగ్రెస్‌దేనని దృఢంగానే చెప్ప వచ్చునేమో ననిపిస్తుంది విరాధానంగా చేస్తున్న పూహాగానం కాదిని: ప్రచారం కోసం ఆశిశయంగా చెప్పడం అసలేకాదు! మేము ఈ అభిప్రాయానికి రావటానికి చెప్పతగినవి, చెప్పతగనివి అనేక కారణా లున్నాయి. వాస్తవ పరిస్థితులను పరిశీలించి, మెజారిటీ కాంగ్రెస్‌కే లభించగల దని ప్రస్తుత పూర్తిగా చెప్పవచ్చు. ఒకొ సిజాలికీ ఉన్నట్టి మండలాలు తెలుగు దేశం కంటే కాంగ్రెస్‌కు తక్కువకేమీలేదు. తెలుగుదేశం కార్యకర్తలే, ము ఖ్యులు మరుకునే కొందరితోకూడా పుణ్యాహం తీసి: చెప్పుకొన్నది ఏమంటే పుణ్యాయు: దాని అచ్చుల్లోనికి కాంగ్రెస్‌కు ఈ రెండు పర్యాయాలు అపజయాలే, మొదటిసారి ఆద్యతం కాంగ్రెస్ అనుకూలంగానే వచ్చినవి. ఎటువంటి కారణాలున్నా కాంగ్రెస్ అభ్యర్థి విజయమూర్తంగానే సాధించనున్నారని గమనిస్తున్నాం.

అభ్యర్థుల విషయానికొస్తే నిర్మొగ మాటంగా చెప్పవలసివస్తే తెలుగుదేశానికి చెందిన శ్రీ నారసింహారెడ్డి పార్టీ సభ్యుడు కాదు! పార్టీని విశ్వసపాత్రంగా కని పెట్టుకొని "ఆ జా ఆ ఆశిగిపోయేటట్లు పార్టీ జంగా మోసేవారుండగా" ఈయ నను పిలిచి టికెట్ ఇవ్వడం న్యాయం కాదు అనే అభిప్రాయం పార్టీవారిలోనే కాదు ప్రజల్లోకూడావుంది. అందుకే పార్టీ అధిష్ఠానవర్గం ఆదినికి పోల్చటి నారసింహారెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించడంలో తన అభిప్రాయమూవుంది.

కాంగ్రెస్‌కు సంబంధించి శ్రీ. కె. రెడ్డి అభ్యర్థిత్వం ఆపార్టీలో వివాదాస్పదం కాలేదు; విమర్శలు, వ్యతిరేకతలు గురికాలేదు. ఆకను మొదటినుండి కాంగ్రెస్ వాదిగా వుండటమేకాకుండా, జిల్లా కాంగ్రెస్ కోశాధికారిగాను అనేకం డు మం కొత్తగా పార్టీకి విరుద్ధం చేసినో ఎకిందాల ఆదినాయికులు పైగా అభ్యర్థిత్వం ఆయనకు ఆమోదయోగ్యతైన వ్యక్తిగా ఆయన పట్ల సరికదనే ఆభిప్రాయముంది.

ప్రచార ఆర్భాటాలకు ధన వ్యయం వాహనాలు తెలుగుదేశం అభ్యర్థులకు పుష్కలంగా వున్నట్టున్నాయి; ఇవి పార్టీ పరంగానూ, వ్యక్తిగతంగా కూడా అభ్యర్థుల పరంగా మా దాకా అందుతున్నాయి. తెలుగుదేశం అభ్యర్థుల ప్రచారానికి ముఖ్యమంత్రి తిరిగిపోయారు. రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి పదిరోజుల నుండి జిల్లాలో మకాంవేసి ప్రచారంలో మునిగితేలుతున్నారు; కాంగ్రెస్‌కు అన్నీ కొరతే; నిధుల కొరత; జండాల కర పత్రాల పోస్టర్ల కొరత; ప్రచారానికి బయట నాయకుల కొరత; కడకు వెంగళ రావుగారుకూడా రాలేకపోయారు,

జిల్లా ప్రజాపరిషత్తుకు సంబంధించి వున్న విషయాలు పాఠకుల ముందు పెట్టాము, ఇప్పుడు మీరే నిర్ణయానికి రాండి – జి.ప్ర.ప. ఛైర్మన్ కోదండ రామిరెడ్డో, నారసింహారెడ్డో! ★

ఈల నెల్లూరులో ఓట్లకోసం ప్రచారం చేయలేదు!

ఓటర్లకు ఫోటో గుర్తింపు – స్థలం పరిశీలన నెల్లూరులో పూర్తిగా నిర్వహించినట్లు చెప్పబడింది. కమీషనరు 70 శాతంనుండి ఫోటోలు తీసేయని చెప్పినట్లు. ఆ సంఖ్య 30: 40 శాతం కూడా పెరగలేదు.

ఫోటో గుర్తింపు కార్డులు ఇచ్చేటపుడు వారందరూ ముఖ్యులు అభ్యర్థులు, విద్యావంతులు, ఉద్యోగస్తులే కాపత కాంగ్రెస్‌కు అంకిత భావంతోనే వచ్చారు.

నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

O. P. 21/87

గండవరపు దశరధరామిరెడ్డి–పిటీషనరు

పై కవతరలిన పిటిషనులో మను బోలు సుందరరామిరెడ్డి కోటల తిరుగుదురు అను ఆతనికి వారసుడనని మను బోలు సుందరరామిరెడ్డి కోట తన్నిగూడూరు స్టేట్‌బ్యాంకులో పెట్టిన నగలు తనకు ఇప్పించవలెనని కోరుతూ పై కోర్టులో Sucussion Sertificate కు పిటిషను పెట్టుకొని యున్నారు. పై పిటిషను 9-3-87 నాటికి నోటీసు వేసి యున్నది. అటేపనలు వున్నవారు పై తేదిన కోర్టులో హాజరై అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల పకోవకముగ తీర్మానించబడును.

–వి. రాధామనోహరం, అడ్వకేటు

నెల్లూరు మునిసిపాలిటి

(9 వ పేజీ తరువాయి)

రవేణ్‌రెడ్డి పంటతివారైపోయారు. టెక్నికల్‌తో అప్పించగల్గారుగాని, వల్లకరెడ్డి సార

శ్రీ ప్రసన్న మల్లికార్జునస్వామి దేవస్థానం
యల్లాయపాళెం, కోవూరు తాలూకా, నెల్లూరుజిల్లా

వడ్డు వేలం

శ్రీ స్వామివారి దేవస్థానమునకు చెందిన మెంగోలును రావక్క మును బహిరంగవేలములో వరకు దేవస్థానంవద్ద 12-3-87 సా. 4 గం. నుండి వేలంపాట, ధర్మాదాయశాఖ అధికారుల సమక్షమున విక్రయించ బడును.

వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందుగా రు. 1,000/- లు ధరావత్తు చెల్లించి పాడుకోవలెను. వేలం సమయంలో రావ్యమును వసూలు చేసుకొనుటకు మిగిలిన విషయములకు ధర్మకర్తగారిని సంప్రదించవలెను.

-చేవూరు సుబ్బరామిరెడ్డి,
వంశ పారంపర్య ధర్మకర్త.

శ్రీ కామాక్షితాయై నమః
శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ.

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, బుచ్చిమండలం, జొన్నవాడ క్షేత్రమున వెంచేసి యున్న శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానమునందు ఈ క్రింద కనుబరచిన హక్కులను 16-3-87 ఉదయం 11 గం: నుండి వరకు దేవస్థానం కార్యాలయంవద్ద బహిరంగ వేలము వేయబడును. వేలం షరతులు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించి పొందవలసినదిగా కోరుచున్నాము.

హక్కుల వివరణ

1. కొబ్బరి చెక్కల సేకరణ హక్కు 1-4-87 తేది నుండి 31-3-88 తేది వరకు (ఒక సంవత్సరము)
2. ప్రసాదములను విక్రయించుకొను హక్కు 1-4-87 నుండి 31-3-88 తేది వరకు (ఒక సంవత్సరము)
3. తలనీలాలు ప్రోగుచేసుకొనుహక్కు 1-4-87 తేది నుండి 31-3-88 తే, వరకు (ఒక సంవత్సరము)
4. మామిడి తోట స. నెం. 15/2, 18/2 విస్తీర్ణం య 6-00 లు (ఫల సాయపు హక్కు)

-యం. సుబ్బరామయ్య,
కార్యనిర్వహణాధికారి.

Statement about ownership and other particulars about the News Paper

ZAMIN RYOT (Telugu Weekly)

Nellore. (Andhra Pradesh)
Form IV (See Rule 8)

1. Place of Publication : 17/170, Thipparajuvari Street, Nellore. (A.P.)
2. Periodicity of Publication : Weekly.
3. Printer's Name Nationality & Address : N. Sree Ramamurthy Indian, 17/170, Thipparajuvari St, Nellore. AP
4. Publisher's Name Nationality & Address : N. Sree Ramamurthy. Indian, 17/170, Thipparajuvari St, Nellore. AP
5. Editor's Name Nationality & Address : N. Sree Ramamurthy Indian, 17/170, Thipparajuvari St. Nellore. AP.
6. Names and Addresses of the individuals who own the Newspaper and Partners or Share Holders holding more than one percent of the total capital :

Zamin Ryot Committee :

1. Sri N. Sree Ramamurthy -President
Zamin Ryot Buildings, Nellore-1
2. Sri T. Vanamali -Secretary
Zamin Ryot Buildings, Nellore-1
3. Sri N. Dolendra Prasad -Member
Zamin Ryot Buildings Nellore-1
4. Sri N. Kosala Ram -Member
No. 8, Sriram colony, Abhiramapuram Madras-18

I, N. Sree Ramamurthy hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

N. SREE RAMAMURTHY,
Publisher.

మండలాలు

(14 వ పేజీ తరువాయి)

ప్రజలకు ఎంతమొత్తం తెలవకుండా చేసింది. ప్రజలే ఆ పార్టీ అభ్యర్థిని ఆదరించేట్టు లేదు. వెంకటరామిరెడ్డికి యూనాదిరెడ్డి వంటి సమితి మాజీ అధ్యక్షుడు సహాయంచున్నారు: గెలుపు ఆయనదే. కొండాపురం స్త్రీలస్థానం. కాంగ్రెస్ అభ్యర్థినిగా శ్రీమతి వి. ద్రౌపదీదేవి, తె. దే. అభ్యర్థిగా కొండాపురం సర్పంచ్ శ్రీ పోతినేని సూరంకోటయ్య కోడలు శ్రీమతి నారాయణమ్మ. స్వతంత్ర అభ్యర్థిగా పొన్నలగడ్డ రామానాయుడుగారి భార్య శ్రీమతి తారాబాయి చేశారు. చివ్వ పోయిం తర్వాత ద్రౌపదీదేవి రంగంనుండి దాదాపు నిష్క్రమించినట్టే! ప్రస్తుతం పోటీ నారాయణమ్మ, తారాబాయి మధ్య వుంది. బహుశా కాంగ్రెస్‌వాదులు తారాబాయికి చేస్తుందవచ్చు. ఈ పరిస్థితుల్లో ఫలితం వూహించడంఎట్లా?నెమ్మది పాడులో శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి, వింజమూరులో గణపం బాలకృష్ణారెడ్డి, ఉదయగిరిలో షరీఫ్, సీతారామపురంలో శ్రీమతి వైసాని స్వర్ణలత గెలుపుబాటలో వున్నారు. దుత్తలూరు స్త్రీ రిజర్వుడు, కొత్తగా తెలుగుదేశం తీర్థం తీసుకున్న మాజీ బిజెపీయురు కంభం విజయరామిరెడ్డి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మి ఒక అభ్యర్థి: ఆమె సమీప బంధువు శ్రీమతి కంభం అనసూయమ్మ కాంగ్రెస్ అభ్యర్థిని బి. జె. పి. ఎందుకు నామినేషన్ వేసిందో, ఎందుకు విత్‌డ్రా చేసిందో గాని, ఈ వుపసంహరణ తెలుగుదేశం గెలుపుకు అనుకూలమంటారు. వరికుంటపాడులో శ్రీమతి మంకర నాగేశ్వరి తె దే: శ్రీమతి మేరుపాటి సరోజనమ్మ కాంగ్రెస్; శ్రీమతి కార్వేటి రమణమ్మ బి. జె. పి. ఇక్కడ ముత్యాల డబ్బు మంచినీళ్ళలా ప్రవహిస్తున్నదంటున్నారు. బి. జె. పి. పోటీ గట్టి వొట్టిల మీద ఫలితం ఆధారపడి వుంటుందట.

కావలిలో యూనాదిరెడ్డి కోరి కష్టాలు తెచ్చుకున్నారు. టిక్కెట్ ఆశచూపి, తర్వాత ఇవ్వ అందివ్వడంతో మత్స్యకారుడైన స్వతంత్ర అభ్యర్థి 'చేప' గుర్తుపైనే పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థిని నీట ముంచేస్తున్నారు దాని ఆశ వదిలేయవచ్చు!

జలదంకి కాంగ్రెస్ నాయుడు, తెలుగు తాలూకా నాయుడి తమ్ముడిని బుట్టలో వేసుకున్నారట. అయినా పోటీ "టైట్" అంటున్నారు: రెండు జిల్లాల కాంగ్రెస్ సెక్రటరీ మాత్రం విజయం తమదే నంటారు.

బోగోలులో సుందరమూర్తి పోటీ కాంగ్రెస్ అభ్యర్థి కొండేపాటి గోపాలరెడ్డి గెలుపును నిర్ధారణ చేసినట్లుంది.

ఆత్మకూరులో పదుల సంఖ్యలో తెలుగుదేశం నైనా కాంగ్రెస్ అభ్యర్థి యూనాదిరెడ్డి గెలవకుండా పోతాడా అని ఆశ కొంతవరకు దాదుకున్నారు. అనా సముద్రం పేట కాంగ్రెస్‌కే అనుకూలమంటున్నారు: అనంతసాగరంలో కాంగ్రెస్- బి జె. పి. మధ్యనే పోటీ. సంజీవరెడ్డి శ్రమ వీసు మంచి కాంగ్రెస్‌కు ఛాన్సు వుండవచ్చునని ఆత్మకూరు వార్త. కలువాయి మాత్రం కాంగ్రెస్‌దే: డాక్టరు గోపాలరెడ్డిది: అనుమానానికి ఆస్కారంలేదు.

ఇదండీ మాకు తెలిసినంతవరకు మండలాలలో పార్టీల పరిస్థితి!

*

మేము - మీరు

(3 వ పేజీ తరువాయి)

మరది. అందరూ ఒక్కటై నిలచి కాంగ్రెస్‌కు అఖండవిజయం చేకూర్చా లని విజ్ఞప్తి చేస్తున్నాను

-కె. వి. నాగేశ్వరరావు
నార్తురాజుపాళెం

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

అధికారాలులేని జిల్లా ప్రజాపరిషత్

నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో ఈసారి ఇద్దరూ సంపన్నులు. పేరు గడించిన కాంట్రాక్టర్లు నిలబడుతున్నారు. విజానికి వారు తమ వ్యాపారాలు వదలుకుని రాజకీయాలకు దిగవలసినంత పెద్ద పదవా ఇది? రామ రాజ్యంలో, రామారావుకు తప్ప మరెవ్వరికీ ఏ అధికారాలూ వుండవుకదా! అంత మాత్రానికింత పోటీ దేనికి?

నిజానికి నెల్లూరుజిల్లా ఎన్టీఆర్ పరిపాలనలో నిరాదరణకు గురి అయివుంది. సాధిత్వంతో పోరాడి అయినా జిల్లాను అభివృద్ధి చేయగల్గిన వ్యక్తి మనకిప్పుడు కావాలి.

-ఎం. లక్ష్మణ్‌కుమార్‌రెడ్డి
హైదరాబాదు

సంవాదలహరి

గురుమౌఢ్యమి

11-3-87 తేది ఆక్షయనామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ చతుర్థి శనివారము మొదలు 14-4-87 తేది ప్రభవనామ సంవత్సర చైత్ర బహుళ పూర్ణిమ మంగళ వారము వరకు గురు మౌఢ్యమి.

వారపు తిథులు

7 శని	అష్టమి	పూర్తి	
8 ఆది	అష్టమి	ఉ. 7-03 గం వ.	
9 సోమ	నవమి	ఉ. 8-54	,,
10 మంగళ	దశమి	ప 11-07	,,
11 బుధ	ఏకాదశి	ప. 1-10	,,
12 గురు	ద్వాదశి	ప. 2-58	,,
13 శుక్ర	త్రయోదశి	సా. 4-42	,,

-గొమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

ఇల్లు బాడుగకు

వార్డు నం. 24, ఇంటి నం. 2482 తిక్కేమిట్ట నెల్లూరు మునిసిపల్ ఇంజనీరు క్వార్టర్సు ప్రక్కన, ఉన్న విశాలమైన ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ఆ దే ఇంటి మిద్దెపైనవున్న ఇంటి ఓనర్‌ను కలుసుకొనవలయును.

ఇ. జె. రామయ్య
తిక్కేమిట్ట - నెల్లూరు-3

సింహపురిని సుందరంగా మల్చుకుందాం-
చంద్రయ్యను చేర్మన్‌గా గెల్పించుకుందాం!



నెల్లూరు మునిసిపల్ చేర్మన్‌గా ఎన్నికలలో
ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా

కలవకూరు చంద్రశేఖరరెడ్డి

(కె. వి. ఆర్.)

పోటీ చేస్తున్నారు!

నిజాయితీ, నిర్భీకత, నిరుపమాన సేవాత్యాగం
మూర్తీభవించిన చంద్రయ్యను గెల్పించుకుందాం-
మంచినీళ్లు, వీధిలైట్లు, రోడ్లు, పరిశుభ్రతవంటి
పౌర సౌకర్యాలను అభివృద్ధి పరచుకుందాం!
మెడికల్ కాలేజి, బైపాస్‌లాంటి చిరకాల కోర్కెలు
నెరవేర్చుకుందాం!

కాంగ్రెస్‌ది
అభయహస్తం-
చంద్రయ్యే మన
నిజమైన నేస్తం!

స్వయంగా రాలేదని చిన్నబుచ్చుకోకండి

ఈ ఎన్నికలలో ఇల్లిల్లు తిరిగి ప్రతిపౌరుడినీ
కలవాలనే వుంది. కాని పోలింగు తేది దగ్గర పడడంతో
అది అసాధ్యంగా కన్పిస్తూంది. పరిస్థితి అర్థంచేసుకుని
ప్రతి ఒక్కరూ సహకరించాలని, స్వయంగా వచ్చి
ఓటడగలేదని చిన్నబుచ్చుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.



-నెల్లూరు టౌన్ కాంగ్రెస్ కమిటీ

జిల్లాలో అత్యధిక మండలాల్లో "ఎడ్జి" కాంగ్రెస్‌దిగానే కన్పిస్తూంది!

మండల ఎన్నికల సమీక్ష

★

(6 వ పేజీ కొరవ)

తీయటం అభిప్రాయం. కోట పల్లవరెడ్డి వారి కోటే! చిల్లకూరులో తెలుగుదేశం అభ్యర్థి వెంకటసుబ్బయ్యకు విధులు తప్ప ఓట్లుగా అందుతున్నాయట! తె ముఖ్యమంత్రి గారి ప్రత్యేక శ్రద్ధ వస్తుటకూడా ఈ మండలం మీదనేనట కాని కాంగ్రెస్ అభ్యర్థి రమణయ్య వెనుక ఎకతం చేరని ఒక తెలుగుదేశీయుడే అన్నారు. పూర్వం భూమి అభివృద్ధి బ్యాంకి ఎన్నికలో ఇదే రమణయ్య ఇదే వెంకటసుబ్బయ్యను చెప్పిచెప్పి ఓడించాడట. ఇప్పుడు మాత్రం ఫలితం తిరస్కంగా వుంటుందా అని పలువురి అభిప్రాయం. గూడూరు ఫలితం పూహించలేకపోతున్నాము; ఇప్పుడు వినతం కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధారెడ్డి శాస్త్రముందు మిగిలారు": ఆ ముందు అనేది ముందుకే సాగితే గెలుపు ఆయనదేనని ఖచ్చితంగా చెప్పవచ్చు.

సైదాపురంలో సిద్ధయ్య అభ్యర్థిత్వం కొందరు కాంగ్రెస్ అభిమానులలో అసంతృప్తి కల్గించినా, బహుశ సంఖ్యాకులు అనుకూలం ముఖం. ముత్యాల అయి తేళ్ళపాటు అవిచ్ఛిన్నంగా సైదాపురం పంచాయితీని ఏలిన సిద్ధయ్య ఈసారి మండలాధిపతిగా ప్రమోషన్ పొందబోతారు!

రాపూరులో కాంగ్రెస్ అభ్యర్థి మేరిగ రామకృష్ణయ్య ఎం.ఎ. పట్టభద్రుడు, అనుభవజ్ఞుడు, వినయగుణ సంపన్నుడు, చిన్న పెద్దకు అందుబాటులో వుండేవాడు. తె.దే. అభ్యర్థి చంద్రశేఖర్ 'పైపంపబడిన వాడు'.... ఇరువురి మధ్యవున్న ఈ తేడాను ఓటర్లు గుర్తించారట. వక్కరు విలువలు తెలిసిన పుట తీర్పు వేరువిధంగా వుండే అవకాశంలేదు. పొదలకూరులో కాంగ్రెస్ అభ్యర్థి అంకయ్య గౌడ్ పదిసంవత్సరంలో వున్నాడు; ఈ సారి గట్టుకు చేరగలడని ఆతని విశ్వాసం. ఆతనిదేగాదు వెంకటరత్నం నాయుడుగారి నమ్మకంకూడా! కాగా దీని విచ్ఛిన్నం చేయించలేకపోయారా కాంగ్రెస్ నాయకులు? తె.జ.ర్లలో లక్ష్మయ్యనాయుడు పరిస్థితి మునగానాం తేలానాంగా వున్నదట. బి.జె.పి. నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు పగబట్టివున్న సీటు ఇది. పట్టణంలో, కార్యసాధనలో లక్ష్మయ్యనాయుడుకూడా తీసిపోయేవాడు కాదు. ఎవరి గట్టిపట్టు ఏ మాత్రమో చూడాలి!

కాంగ్రెస్‌కు మంచి మెజారిటీ వచ్చే స్థానాల్లో వెంకటగిరి ఒకటని కాంగ్రెస్ వారి నమ్మకం. శంకరరెడ్డికి బలమైన అభ్యర్థిత్వం; పరిస్థితులు అనుకూలం. దక్కిలి కాంగ్రెస్‌దే: సందేహం ఇసుమంతకూడా లేదు. బాలాయపల్లెది చెప్పలేము, మనుబోలు సనుపురంగు పూసుకుంటుందా? - ఫలితాన్ని గూర్చిన పూహలు పరస్పర విరుద్ధంగా వున్నాయి. వెంకటాచలంలో ఆదిమూర్తి అభ్యర్థికు బయటపడగలడేమో ననిపిస్తుంది.

బహుశా జిల్లాలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మెజారిటీ తక్కువ పోయినా నెల్లూరు రూరల్‌గానే వుంటవచ్చు. తెలుగుదేశం అభ్యర్థి తేలిపోవడం ఒక అనుకూలాంశమైతే; అభ్యర్థి వెంకట కృష్ణారెడ్డికున్న మంచి పేరు మరొక అనుకూలం. ఈ మండలంలో కాంగ్రెస్ అనుకూలత అపూర్వంగానే వున్నట్టుంది. కంకిపాడు ఖర్చు క్రమంలో లెక్క చేస్తున్నట్టులేదు; పైగా ఇల్లిల్లు తిరిగి అడపడుచులకు పేరంటంకూడా పెడుతున్నారట. వత్తి కొడవలి వాళ్లు సుముఖంగా లేని హరిజనులతో "కలాధికారం కూడా లేదా" అని నిష్ఠూరంగా మాట్లాడుతున్నారట. బి.జె.పి. అభ్యర్థికూడా వున్నారు; విద్యార్థి నాయకుడు శ్రీధర రెడ్డి వచ్చే ఓట్లుకూడా ఈ వరుసలోనే వుండబోతాయి!

ముత్తుకూరు మండలంలో తెలుగుదేశీయులమనుకున్న పెక్కుమంది సర్పంచ్‌లు కాంగ్రెస్ అభ్యర్థి వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డికి చేస్తున్నారు. భక్తవత్సలరెడ్డిగారుకూడా వ్యాపారాని బయటదేరారట- టూ లేట్! తెలుగుదేశం అభ్యర్థి పక్షంగా గ్రామాలు పోయేవారికి చుక్కెదురవుతున్నట్టుంది. ఎం.ఎల్.ఎ. రామకృష్ణారెడ్డిగారు మంది మార్బలంతో పరగలి గ్రామాల మీదకు దండయాత్ర పోయారట- ఒంటరిగా పోతే ఇబ్బందని కాబోలు! స్వగ్రామం ముత్తుకూరులో ఓట్లెన్నుకో లేనాయన మోమిడికి పోవడమెందుకో! ఖచ్చితా కాంగ్రెస్ విజయం ఖాయం!

కోటపల్లిగూడూరు కాంగ్రెస్‌కు పరవా లేదంటారుగానీ, మాకు నమ్మకంలేదు. ఇందుకూరుపేటలో కాంగ్రెస్ జయభేరి మ్రోగిస్తుంది; అభ్యర్థి బెజవాడ రామచంద్రారెడ్డి పెద్దమనిషి, వివాదరహితుడు కావడమే ఈ అఖండ విజయానికి దోహదమిస్తున్నది

o o o

కోవూరులో కవ్వింతాల దహనంతో ప్రారంభమైంది ప్రజా రంగం; ఫలితాన్ని గూర్చి పూహించడానికి జంకాల్సివుంది. విడవలూరులో 'హస్తి' రామయ్య జాతకంలో మార్పు వుండకపోవచ్చునని, కృష్ణారెడ్డి అభ్యర్థిత్వంవల్ల కొత్తగా వచ్చేమార్పు లేదని పూహ.

కొడవలూరులో కాంగ్రెస్ అభ్యర్థి పెళ్లకూరు ప్రభాకరరెడ్డి కొత్తవాడు; ఆ ప్రాంతం ముఖ్యమొహం తెలియనివాడు, సాధారణంగా ఈయన అభ్యర్థిత్వం బలహీనమైంది కావాలి: అవుతుందనే అనుకున్నాం. కాని ఈ వారంలోజాస్తే పరిస్థితి తల్లక్రిందు అవుతున్నదా అనిపిస్తుంది. తె.దే. అభ్యర్థి కోడూరు శ్రీరంగారెడ్డిమీద చెప్పలేనంత వ్యతిరేకత. అది ఏ స్థాయికి పోతున్నదంటే ఆయన వ్యతిరేకతే ఆయన్ని వెంటాడి ఓడిస్తుందా అనిపిస్తుంది. మాటలలో వున్న వ్యతిరేకత ఓట్లలో ప్రతిబింబిస్తుందో లేదో చెప్పలేము.

అల్లూరులో తెలుగుదేశం అభ్యర్థి బలహీనుడు; బలమూ అంతంతమాత్రమే నంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి వ్యక్తిగా కొంత బలం వుండడమేగాక, కట్టుదలగా పనిచేసేవారూ వున్నారు. కావలిలో కాంగ్రెస్ గాలి వుంది. కాటంరెడ్డి విష్ణువర్ధన రెడ్డికూడా రంగంలో దిగి చేస్తున్నారు. తెలుగుదేశం వర్గాలనేవి హుషారుగా లేవు. ప్రజాదరణ కాంగ్రెస్ అంటున్నది. దగదర్తిలో పోటీ పేరుకు బి.సి. ల మధ్యనేగాని, ఎన్నికలపూర్వకం అగ్రవర్ణాల వారిదేనట; దగదర్తి నాయుడుగార్లు కూడా రెండుగా చీలిపోయినట్టున్నారు. ఆదిశేషయ్య అదృష్టవంతుడంటారు. బుచ్చిరెడ్డిపాలెంలో మార్క్సిస్టుల సందడి ఎక్కువగానేవుంది; రిగ్గింగులు, దౌర్జన్యాలకు కొన్ని ఎర్ర గ్రామాలు నిలయం కావచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి మేనకూరు రాధాకృష్ణారెడ్డికి సద్దతిగా పని జరుగుతున్నట్టుంది, దొర్ల వారు మేనకూరువారికి వ్యతిరేకంగా రంగంలో దిగినట్టులేదు. కాంగ్రెస్‌కు ఖాయమనుకునే సీట్లలో ఇదొకటి. సంగంలో పోటీ కాంగ్రెస్, స్వతంత్రుల మధ్యనే; 'ఎడ్జి' కాంగ్రెస్‌దే నంటున్నారు.

కలిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి -ఆదే. యానాదిరెడ్డి అభ్యర్థి ఎం.వెంకట్రామరెడ్డి; కొండకనాయుడు తె.దే. అభ్యర్థి-కలిగిరి సర్పంచ్ శ్రీ బి. బలరామరెడ్డి బంధువు, హ్యాపర్లు, తోరణాలతో తెలుగుదేశం కలిగిరి వీధులలో చలువపందిళ్ళు వేసింది

—కొరవ 12 వ పేజీలో

జనాగ్రహం వార్షిక చందా
సంవత్సరం చందా రు. 50.00
అర సంవత్సరం 26.00

[illegible] ప్రి. డి. ము. కోర్టులో
E. P. 14 of 84
S. C. 56 of 78
మరి శేషురెడ్డి -డి హో.
తంగాటూరు వెంకయ్య -జె. డి.

ఈ క్రింది పేర్కొన్న దాఖలా జె. డి. తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారి యొక్క 6-4-87 తేదిన పగలు 10.30 గం. నుండి [illegible] 5.30 గం. వరకు బహిరంగము [illegible] వేలం వేయబడును పాట దారులు పై కోర్టులో హాజరై పాట పాడు కొనవచ్చును.

[illegible] నె. డి. ర, [illegible] కావలి సబ్ డి. లో చేరిన ఒల్లికుడుగు [illegible] గ్రామంలో జె. డి. తాలూకు [illegible] కలిగిన స్థిరాస్తి వివరము: ఖాతా నం. 1020 సర్వే నం. 488/1 విస్తీర్ణం యం. 0.65 టు హద్దులు: [illegible] అరెమ్మ, [illegible] అరెమ్మ. [illegible]) కావలి వెంకట రమణయ్య [illegible]) కాలువ.

డి హో. విలువ రు. 500/-
అమినా విలువ రు. 550/-
[illegible] సుబ్రహ్మణ్యం
డి హో. అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

జర్నీ

దిగ దిగని ఎన్నో దిగివారు, కాంగ్రెసు
పేరు [illegible] మార్గమ్మోగు
తుంది [illegible] హస్తము వంటు
వంటుతుంది తెలుగు [illegible]!

ఎక్కువాపు గర్జె యూపు తేపోయె పో,
పైకి ప్రాకుతుంది [illegible]
నిజె [illegible] నెల్లూరు [illegible]
[illegible] ఘనత ఇక్క! కాఫీ యూపు?

దేగ

నవ్వపాచి అసర [illegible]
[illegible] పెంచమూరు
[illegible] దొంగాట
బ్రదికి బయటపడరు [illegible]!

మోసపాయ్య తెలుగుదేశానికి [illegible]
మునుపు [illegible] ముద్రగొట్టి
కళ్ళుమూసుకొని, [illegible] విదారించి
అన్నిదెబ్బను తమకు అయ్య దేగ!

నెల్లూరు మున్సిపాల్టి

కుర్రవారు కలవకూరు మాచంద్రయ్య
పచ్చిగాంగిరేను [illegible]
[illegible] మున్సిపాల్టి చేరుకు నొందారు
తిరుగులేదు [illegible]!

నిరుపేద ముఖ్యమంత్రి

[illegible] పుట్టి [illegible] బ్రహ్మని
[illegible] దాచిపెట్టి [illegible]
[illegible] పేర [illegible]
ఎప్టీయారు నోట ఎంతమాట!

[illegible]
[illegible] కావు దొంతుకు, కాంపిల్
[illegible]
మా దిరి [illegible] ముఖ్యమంత్రులు [illegible]!

ఎక్కడ [illegible]
[illegible] మీరు ఎప్టీ ఆరూ!
ముక్కు [illegible]
[illegible] రాజకీయాలేరూ!

ఎంతమంది [illegible] పాయ్యారో
[illegible]
అవసరమ్ము [illegible] అస్తమానమయ్యాక
[illegible] అన్న వారుగూడ!

మండలాధిపతి సినిమ

మండలాధికారి మందాక రాలేదు
పాయ్య చూచివచ్చి పున్నెంపాదం
[illegible] మీకు [illegible]!
[illegible]!

★

జిల్లా వార్తలు

(4 వ పేజి కొరవ)

ఉద్యోగులకు [illegible] గా వుందని వాపోతున్నారు. ఎన్నిమార్లో అధికారులు అనధికారులెందరికో వాళ్ళగోడు చెప్పుకొన్నా ఆలకించే లేరట.

నెల్లూరుకు నాలుగుమైళ్ళ దూరంలో వున్న ఈ గ్రామానికి [illegible] లేకపోవడమేమిటి? భక్తవత్సలరెడ్డిగారి రాజకీయ జీవితానికే ఇది మచ్చకాదా?

కలిచేడు హాస్టల్ అవినీతి మయం

కలిచేడు [illegible] వున్న [illegible] హాస్టల్ అవినీతి మయంగా వుందని ఒక విద్యార్థి నాయకుడు ఆరోపిస్తున్నాడు పిల్లలకు ఇవ్వవలసిన కాస్మెటిక్స్ డబ్బు వారికి అందటంలేదట; బియ్యం పప్పులు రాత్రిపూట రవాణా అయిపోతున్నాయట. స్నానానికి త్రాగడానికి కూడా నీటికి కటకటగా వుంటే పట్టించుకునేవారే లేరట. [illegible] వాడుగను తినుకోవడం [illegible] అతని ఆరోపణ.

[illegible] విచారణ జరపటం మంచిది.

సోమశిలలో కోవూరు విద్యార్థులు

కోవూరు బి. ఎస్. సి. జూనియర్ [illegible] విద్యార్థులు ఇటీవల రెండు రోజులపాటు సోమశిల సోమేశ్వర దేవాలయంలో శివరాత్రి తిరునాళ్ళకు బందోబస్తు చేశారట. స్టాఫ్ మాస్టర్ శ్రీ వి. వెంకటసుబ్బయ్య [illegible] నాయకత్వం వహించారు. శ్రీ సి.యం. [illegible] బందోబస్తు [illegible].

అసంఘటితయ సాక్షులకు రక్షణనివ్వాలి!

పొదలకూరు మండలంలోని [illegible] [illegible] వారికి, [illegible] [illegible] విచారణ ప్రస్తుతం కోవూరు [illegible] కోర్టులో నడుస్తున్నదని [illegible] సాక్షులకు [illegible] రించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని దళితమహాసభ జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ పి. మస్తానయ్య కోరుతున్నారు

మనుబోలు 'రింగ్‌బాల్' ప్రశంసలు!

రెండేళ్ళుగా జిల్లా గ్రిగ్‌పోటీల్లో జూనియర్స్ 'రింగ్‌బాల్' ఆటలో బహుమతులు గెల్చుకున్న కె. రవికుమార్, వి శ్రీనివాసులకు మనుబోలు [illegible] హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎల్. గోపాలరావు [illegible] వల ప్రత్యేక బహుమతులిచ్చి ప్రోత్సహించారు. —

పినాకినీతీరం

(4 వ పేజీ కొరవ)

ముందు ఆ కోవలోకి వచ్చేవారు తానని ఆయనకు తెలియదంటారా?

ఓట్లకోసం ప్రజలను రెచ్చగొట్టే మాటలు పల్లించే రామారావు కంటే, ఏదో సిద్ధాంతాన్ని గుడ్డిగా నమ్మి ఆత్మ బలిదానానికికూడా సిద్ధపయ్యే నక్సలైట్లు మేలుకాదా? రామారావుగారేకాదు ప్రభుత్వాధిపతిగా వున్న ఏ నాయకుడుకూడా ఇటువంటి ప్రసంగాలు చేయడం సహించరాని విషయం!

జనతా పార్టీకి ఏత్రైరాయల్ బోనీ!

నెల్లూరు జిల్లాలో జనతాపార్టీ శుభం అంటూ జిల్లా ప్రజాపరిషత్తుకు [illegible] రామయ్యగారిచేత నామినేషన వేయిస్తే ఆయనకాస్తా పునసంహరించుకొనిపోయారు న్నారు! ఆ విత్రైరాయల్ వెలవెంతో మనకు తెలియదనుకోండి!

జనతాపార్టీలో మరో స్థానికముఖ్యుడు పనుకర్ర వాహనాలలో తిరుగుతున్నారంటున్నారు. రామయ్యగారికి 1952 నుండి రాజకీయంగా ఎన్ని అవతారాలు [illegible], ఎన్ని రంగులు పూసు కున్నారో చెప్పలేముగాని; [illegible]

పనుకు వాహనంలో తిరుగుతున్నాడని వినబడుతున్న మిత్రుడు మాత్రం రాజకీయాలు వృత్తిగా గలిగినవారు కాదుగాని. మొదటినుండి ఒడిదుడుకులు లేకుండా సోషలిస్టుగా జైత్రకాష్ జండా మోసే వ్యక్తి తెలుగుదేశంతో జనతాపార్టీకి సర్దుబాటు పొత్తు వుంటే [illegible] చేయడంలో తప్పలేదు రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ బాబుల్‌రెడ్డి తెలుగుదేశం పార్టీని, రామారావును దుయ్యబట్టినట్లు మరొక ప్రతిపక్ష నాయకుడు విమర్శించడం లేదు. అటువంటప్పుడు జిల్లా పార్టీలో ఏదో ఒక హోదాగలవారు తెలుగుదేశానికి పనిచేయడం విడ్డూరంగదా!

గంగిగోవుపాలు గరిటడైనను చాలు అన్నట్లు. పార్టీ సిద్ధాంతాలపట్ల అకుంఠితమైన భక్తి విశ్వాసాలు కలవారు ఏ పార్టీకైనా వేలు లక్షలు పనిలేదు: పదులు, వేలు చాలు. అంత చరిత్ర గలిగిన కాంగ్రెసు, 'ఆరుకోట్ల ఆంధ్రుల పార్టీ' అయిన తెలుగుదేశము కప్పల తక్కెడలా వున్నాయన్నా; కమ్యూనిస్టు పార్టీలు బి జె పి. అంకిత భావంతో పార్టీకి కట్టుబడివనర్చా [illegible] పనిచేస్తున్నాయన్నా అదే కారణం. కనీసం మన ప్రాంతంలో కింకరటూడా బలంలేని జనతాపార్టీ వంటివి నిరర్థకంగదా!

వాయిదాల పద్ధతులలో ఇళ్ళు నిర్మించియిచ్చే "తల్పగిరి కాలని" శంకుస్థాపన దృశ్యం: సంస్థ అధిపతి జె ఎల్. నారాయణ చిత్రంలో వున్నారు

శ్రీదేవికి హిందీ రంగంలో చుక్కెదురౌతుందా?

శ్రీదేవి [illegible] వహించి "హిమ్మత్ వాలా" హిందీ చిత్రంతో ఆమెకు బొంబాయి నిర్మాతల నుంచి పిలుపులు ఎక్కువగా రాసాగాయి. తెలుగు నిర్మాతలకన్నా హిందీ నిర్మాతలు ఎక్కువ పారితోషికం ఇస్తారని తన దృష్టిని బొంబాయి వైపు మళ్ళించింది. కొన్ని తెలుగు చిత్రాలకు తిరస్కరించింది. [illegible] "మవాలి, తోఫా" హిందీ చిత్రాలు హిట్ అవడంతో, తన రేటును మరింత పెంచేసింది. కాని [illegible] చిత్రాలు ఫ్లాప్ అవడంతో హిందీ నిర్మాతలకు ఆమెమీద మోజు తగ్గసాగింది. [illegible]

[illegible]

పెళ్ళయ్యాక నటిస్తున్న తారలు

1984 లో కృష్ణకుమార్ అనే వాణిజ్యవేత్తను వివాహమాడిన నటి [illegible]

మా మద్రాసు
సినిమా
ప్రతినిధి

[illegible]

చిత్రాన్ని ఎన్నుకోలేదని నటించిన 'రేసు'

[illegible]

చిన్న నటీనటులు నోట్లో మట్టి కొడుతున్నారు

[illegible]

—కొనసాగింపు 18 వ పేజీలో

'[illegible] మహారాజులో' కృష్ణ, శ్రీదేవి

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, కోండ్ నగర్‌లో (ఆర్. టి. సి. వెనుక) 37 అంకణముల స్థలములో సుమారు 48 అంకణముల కట్టబడిన ఒడుచాయిల వసతులతో నిర్మించబడిన ఇల్లు అమ్మబడును. కావలసినవారు సంప్రదించండి—

పి. శ్రీనివాస్
అడ్వకేట్
కోండ్‌నగర్ - నెల్లూరు

కోవూరు సబార్డినేటు జడ్జికోర్టులో

O. S. No. 155 of 86

ఆంధ్రా బ్యాంకు నెల్లూరు — వాది

1) ఓంకారం వెంకటసుబ్బారావు మరియు వగైరాలు — ప్రతివాదులు

2) కప్పా వెంకటరమణారావు, 3) కప్పా వెంకటనరసింహారావు, 4) కప్పా [illegible] నేయురావు, 5) పి. లక్ష్మమ్మ.

1) ఓంకారం వెంకటసుబ్బారావు S/o. సుబ్బారావు గంగులవారి చెరువుపల్లి, ఉదయగిరి తాలూకా, నెల్లూరుజిల్లా [illegible]

పిమీద దావామొత్తం చెల్లుకొనుటకై పై దావా వేసియున్నారు. కావున మీరు అక్షేపణలు ఉన్న యెడల [illegible] పై కోర్టులో 10-3-87 తేది ఉదయం 10-30 గంటలకు హాజరయి తెలుపుకొనవలెను లేని యెడల మిమ్ములను ఎక్సుపార్టీచేసి విచారించి దావా తీర్మానము చేయుదురని తెల్పడమైనది.

—వర్దేవల్లి మల్లికార్జునశర్మ, డిక్రీహోల్డరు అడ్వకేటు

పెనుబర్తి గ్రామపంచాయతి

టెండర్ నోటీసు

నెల్లూరు రూరల్ మండలం, పెనుబర్తి గ్రామపంచాయతీకి 1-3-87నుండి 28-2-88 వరకు కావలసిన 4' బరుగుల ట్యూబులు, చోకులు, స్టార్టర్లు, బల్బులు, హోల్డర్లు, వైరు వగైరా సప్లయి చేయుటకు- [illegible] కావల్సిన 6", 4", 3" కప్లింగ్‌లు వగైరా సప్లయి చేయుటకు- రు 100/-లు ధరావత్తు చెల్లించిన సీల్డు టెండర్లు 16-3-87 తేది మధ్యాహ్నం 1 గంటలవరకు తీసుకొనబడి, అదేరోజు మ. 3-30 గం. హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వివరములు పంచాయతీ ఆఫీసు లో తెలుసుకొనవచ్చును.

-గాలి వెంకురెడ్డి, సర్పంచ్

7-2-87

కోవూరు డి॥ ము॥ కోర్టులో

ఓ. పి. నెం 2/87

1) కనుపూరు జక్కమ్మ, 2) పోమారెడ్డి భావకమ్మ, 3) బొల్లా ఆహల్యమ్మ- —పిటిషనర్లు

-జనరల్ నోటీసు-

నెల్లూరు జిల్లా, రేబాల గ్రామ కాపురస్థుడు కనుపూరు సుందరరామిరెడ్డిగారు చనిపోయినందున, సదరు సుందరరామిరెడ్డి గారికి చట్టరీత్యా వారసులం పిటిషనర్లు [illegible] వెంకటసుబ్బారెడ్డి [illegible] రు 26 900 లు [illegible] వగైరాలతోసహా తమకే చెందునని పిటిషనర్లు సక్సెషను పిటిషను దాఖలు చేసియున్నందున ఎవరికైనా ఆక్షేపణలు యున్నయెడల పై కోర్టువారి ఎదుట 7-3-87 న ఉదయం 10 గంటలకు హాజరై తెల్పుకోవలసినదిగా అందరికి తెలియజేయడమైనది.

ఆ. శేషమ్మ పిటిషనర్ల అడ్వకేటు

కోవూరు డి॥ ము॥ కోర్టులో

O. P. 1/87

పోమారెడ్డి శేషమ్మ —పిటిషనరు

జనరల్ నోటీసు

నెల్లూరు జిల్లా పెనుబల్లి గ్రామ కాపురస్థులు పందిపాటి వెంకటసుబ్బారెడ్డి గారి భార్య లక్ష్మీదేవమ్మగారి పేరిట [illegible] వెంకటరమణారెడ్డిగారు వ్రాయించి యిచ్చిన రు. 7500 ల ప్రామిసరీనోటు అసలు ఫాయిదాలు సదరు లక్ష్మీదేవమ్మగారు చనిపోయినందున పిటిషనరుకే చెందాలని, పిటిషనరు చట్టరీత్యా లక్ష్మీదేవమ్మగారికి వారసురాలని పై సర్టిఫికేట్ పిటిషను దాఖలు చేసినందున ఎవరికైనా అక్షేపణలున్న యెడల పై కోర్టువారి ఎదుట ఉదయం 10 గం.లకు 1-3-87 దిన హాజరై తెల్పుకొన వలసినదిగా అందరికి తెలియజేయడమైనది.

ఆ. శేషమ్మ
పిటిషనరు అడ్వకేటు

కావలి సబ్ కోర్టులో

E. P. No. 17/85

O. S. No. 48/83

ఆంధ్రాబ్యాంకు కావలి —డి. హెచ్ ఆర్.

సురే యానాదిరెడ్డి వగైరా —జె.డి.ఆర్

వేలం ప్రకటన

ఈ క్రింది షెడ్యూలుదాఖలా ఆస్తిని పై కోర్టులో 20-3-87 తేది పగలు 10 గంటల లగాయితు బహిరంగంగా వేలం వేయబడును, కావున పాటదారులు హాజరై పాడుకోవచ్చును.

-:షెడ్యూలు:-

నెల్లూరు రి॥ డి॥ యిలాకా కావలి స॥ రి॥ లో [illegible] గ్రామంలో 1 వ జె. డి ఆస్తి

1) స నెం, 2256/1 పట్టా నెం, 1300, యిం.65టు లోక 1.477 హె.

హద్దులు: తూ) పి. బలరామిరెడ్డి, పి. కొండయ్య భూములు ద) పి. బలరామిరెడ్డి తూ) పి. బలరామిరెడ్డి ప) కాలవ.

వాది విలువ: 3500 రూ.

అమీనా విలువ: 7300 రూ.

2) స నెం. 2256/1 పట్టా నెం, 1300 యిం.00టు లోక 1.215హె.

హద్దులు: తూ) పి. బలరామిరెడ్డి, ద) గోగుల కోటయ్య ప) పి. కోటిరెడ్డి వగైరా ప) పి. కొండయ్య

వాది విలువ: 3000 రూ.

అమీనా విలువ: 7300 రూ.

సరా: పై షెడ్యూలులోని 2 వ అయిటం బంది పెంచలరెడ్డికి తే 23-7-84 దిన 3000 రూ లకు అడమానం.

ఎస్. వి. సుబ్బారెడ్డి
వాది వకీలు

కావలి డి॥ ము॥ కోర్టులో

ఇ. పి. నెం. 77/86

ఒ. ఎస్. నెం 714/81

పేర్ల పిచ్చయ్య —డి. హెచ్, ఆర్.

మాతేళ్ళ అంజయ్య S/o [illegible] —జె, డి ఆర్

ప్రతివాదికి నోటీసు

ఈ నెంబరుగల ప్రతివాదికి CPC O 21 R 22 నోటీసు మిత్తం గాయిదా 15-4-87 తేదికి వేయబడియున్నది కనుక యిందు విషయమై ప్రతివాదికి గల ఆక్షేపణలు ఆరోజు పగలు 10 గం లకు కోర్టులో హాజరై తెల్పుకొనవలెను. లేనియెడల వరోక్షమందు ఎక్సు పార్టీగా తీర్మానించబడును.

—ఎం. శ్రీనివాసులు
అడ్వకేటు

దర్శకుడిలోని అస్పష్టతకు వెకిలిగా తయారైంది

మండలాధీశుడు

వర్తమాన రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబించకపోయినా, ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా నే దుయ్యబడుతూ, ఆయన వేషభాషల అనుకరణతో హేళన చేస్తూ, చిత్రసీమలో ఎన్టీఆర్ ప్రత్యర్థి వర్గం చిత్రాల రూపొందించడంలో భాగంగా, నటుడు ప్రభాకరరెడ్డి రచన, దర్శకత్వాలతో రూపొందించిన చిత్రమే 'మండలాధీశుడు'; ఈ సినిమాకు, మొన్నీ మధ్య విడుదలైన 'నా పిలుపే ప్రభంజనం' చిత్రానికి కథాపరంగా ప్రధాన పోలికలున్నాయని చెప్పవచ్చు!

'మండలాధీశుడు' ఎన్టీఆర్ విధానాల్ని కాక, ఆయన వేషభాషల్ని, ఉపన్యాస ధోరణిని విమర్శించడంతో, అర్థరహితమై వ్యర్థమైందిగా పేర్కొనవచ్చు! రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ (ఐ)కు రాజకీయ లబ్ధి కలగాలనే ఈ చిత్ర నిర్మాతల ఆకాంక్ష. వీరు సినిమా రూపొందించడం తప్పిదంవలన, ప్రేక్షకుల వ్యతిరేకతన్పొందవడు కారణభూతమై ఎన్టీఆర్‌కే లాభదాయకంగా పరిణమించినదనడం అతిశయోక్తి కాబోదు!

భస్మాసుర నాటకంతో ప్రారంభమైన ఈ చిత్రం, బూరెద భీమారావు అనబడే నాటకాలరాయుడు మండలాధీశుడిగా రాజకీయ ప్రవేశం, అతడి దౌర్జన్యపాలనలో అతడే అంతంకావడంతో సినిమా ముగుస్తుంది.

తనపై విమర్శలు కురిపిస్తున్న ఓ పత్రికాధిపతిని హత్య చేయించడం, ఉద్యోగాలివ్వడంలో 'ధనం', 'పలుకుబడి' ప్రధాన పాత్ర వహించడం లాంటి చిల్లర మల్లర అన్యాయాలే (ప్రస్తుతం జరుగుతున్న దారుణ మారణహోమాలతో పోలిస్తే.) పాముహ విప్లవం రావడం, ప్రజలు కర్రలతో, కత్తులతో తరమడంతో అవాస్తవికత ఎవరెస్టు అధిరోహించిందనిపిస్తుంది.

'నా పిలుపే ప్రభంజనం' చిత్రంలోని

> **చిత్ర సమీక్ష**
>
> ★
>
> కె. నారాయణరావు

విమర్శ, ఎన్టీఆర్ వైపల్యాల్ని రూల్పర్ బట్టిన తీరు ఎంతో హుందాగా కన్పిస్తుంది. ఈ చిత్రంలో మాత్రం అరుపులు పెడబొబ్బలు తప్ప నిర్మాణాత్మక విమర్శే మృగ్యమైందంటే నమ్మండి! వ్యక్తిగత దూషణతో, వగతో దర్శకత్వంగా రూపొందించాలే తప్ప ఎన్టీఆర్ విఫలమైందెక్కడో లెక్కలు కట్టి చెప్పడంలో సఫలం కాలేకపోయారు.

రెండురూపాయల బియ్యం పథకంపై విమర్శ చాలా చౌకబారుగా వుంది.

ఓ గొప్ప కథకంగా పేరుపొంది, తెలుగు దేశ ప్రభుత్వ పోరానికి పునాదులేర్పర చిన విప్లవాత్మక కాంగ్రెసు కార్యక్రమాన్ని ఎద్దేవాచేయడానికి సముచితమైన కారణం లభించకపోతే వదిలేయాలేతప్ప అవకతవకలుగా ఏదోచేయటానికి సముజనం అన్పించుకోదు. ఇలాంటి అస్పష్టతే చిత్రంలో ఎక్కువగా చోటు చేసుకుంది.

మండలాధీశుడి ప్రక్కన ఓ కవిని (సినారెను పోలిన) పాత్ర నవూపంపాపించడం మరో అవాస్తవికతాదర్శ అవుతుంది. అలాగే భానోజీరావు పాత్ర 'మండలాధీశుడు' కు ఎక్కడ ఉపయోగపడిందో స్పష్టంగా చెప్పలేకపోయారు. ఇలాగన్ని లెవెలన్నీ అస్పష్టతామయంగా తయారయ్యాయి.

నటనాపరంగా, భీమారావును ఎదుర్కొనే పాత్రలో భానుమతి బాగా నటించింది. అతిగాపోయింది! భీమారావు పాత్రలో కోట శ్రీనివాసరావు, ఎన్టీఆర్‌ను చక్కగా అనుకరించగల్గి, కృతకృత్యులయ్యారు. మిగతా పాత్రధారులంతా తమతమ పాత్రల పరిధిలో ఫర్వాలేదన్పించారు.

కొండము డి శ్రీరామచంద్రమూర్తి సంభాషణల్లో ఎన్టీఆర్ ఉపయోగించే వాడి వేడి పదాలే వినబడటం విశేషం!

★

సినిమా

(17 పేజి తరువా)

సంఘం అంటూ ఒకటుండేదని, అది ఇలాంటివారి దుస్థితిని పట్టించుకోదు. తల్లి, తండ్రి వగైరా పాత్రలువేసి బ్రతుకుతున్నవారందరికీ కష్టకాలం ప్రాప్తించింది. వీళ్ళ గోడు పట్టించుకునే నాథుడేలేడు.

కొత్త బడ్జెట్

కథాచిత్రాలమీద ఎక్సయిజ్ సుంకాన్ని మినహాయించినందుకు చిత్ర పరిశ్రమలోనివారు ఎంతగా ఆనందించారో భారీహోటళ్ళలో వ్యయమయ్యే మొత్తం మీదపదిశాతంపన్ను విధించడం తో హైదరాబాద్ చిత్రాల నిర్మించేవారు అంతగానే అసంతృప్తి చెందారు. మద్రాసు నుంచి హైదరాబాద్‌లో షూటింగ్‌లలో పాల్గొనడానికి వచ్చే తారలు మాగ్రం ఫైవ్‌స్టార్ హోటల్స్‌లోనే బసచేస్తారు. అసలే ఎక్కువ వ్యయం, దానిమీద పన్నువిధించడం మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లనిపించింది కొందరు నిర్మాతలకు.

నలుగురు హీరోలు, నలుగురు హీరోయిన్లతో టి. సుబ్బరామ రెడ్డి హిందీచిత్రం

ప్రముఖ పారిశ్రామికవేత్త, కళాబంధు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, ప్రముఖ దర్శకనిర్మాత యాష్ చోప్రాతో కలిసి "విజయ్" అనే భారీ హిందీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో హేమమాలిని, రాజేష్‌ఖన్నా, రుషికపూర్, మిస్ ఇండియా సోనం, అనిల్‌కపూర్, మీనాక్షి శేషాద్రి రాజ్‌బబ్బర్, మౌసమీచటర్జీ. "సినిమా తీయడం నా వ్యాపారం కాదు. ఒక హాబీ మాత్రమే సినిమాలలో తప్పులు రావడమన్నది ఎన్నటికీ జరగదు. సినిమాలద్వారా తప్పులు

అర్జించాలనిలేదు అలాగని పోగొట్టుకోను. అందుకే సంసారపక్షమైన రసవత్తరమైన కథను భారీ తారాగణంతో నిర్మించదలచాను లాభాలు రాకపోయినా- చక్కని చిత్రాలను నిర్మించాలన్న తృప్తి నాకు చాలు" అని తిక్కవరపు సుబ్బరామిరెడ్డి తెలిపారు.

"మండలాధీశుడు" చిత్రం సృష్టించిన సంచలనం

"మండలాధీశుడు" చిత్రం రాయలసీమలో కొన్ని కేంద్రాలలో తప్ప మిగతా రాష్ట్రమంతటా విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. దేవుళ్ళ పాత్రలతో తమను ఆకట్టుకుని, ఓట్లు వేయించుకున్న 'అన్నగారి" విజస్వరూపాన్ని కొందరు అమాయక ప్రజలు గుర్తించగలిగారట. మండల ఎన్నికలముందు విడుదలైన ఈ చిత్రం కొందరికైనా కనువిప్పు కలిగించి వుంటుంది. హైదరాబాదు, సికిందరాబాద్

లలో "అన్నగారి బంధువులు, తెలుగు దేశం కార్యకర్తలు రహస్యంగా ఈ చిత్రాన్ని చూశారట కడప థియేటర్‌లో కొద్ది- అల్లరి జరిగిందట. ఏది ఏమైనా, అతి తక్కువ వ్యవధిలో తయారైన ఈ చిత్రం సంచలనాన్నే సృష్టించింది.

రాజకీయాలలో అక్కినేని

తుదిశ్వాస వదిలేవరకు నటుడుగా కొనసాగాలనే నా నిర్ణయం. తిక్కవరపు సుబ్బిరెడ్డి ప్రకాసేవ చేయాలనిపించినా దేశ సేవ పై ఏదైనా చెయ్యాలనిపించినా రాజకీయరంగంలో ప్రవేశిస్తానేమో! రేపు ఏమి జరగనున్నదో ఎవరు చెప్పగలరు? అని కేవలం అక్కినేని నాగేశ్వరరావు నాస్తికేయులతో తన రాజకీయ రంగ ప్రవేశంగురించి సూచాయగా తెలియజేశారు. ఇంతకీ, ప్రజాసేవ చేయాలనిపిస్తే, రాజకీయరంగంలోనే ప్రవేశించాలా?

★



ఇందుకూరుపేట మండల ఓటర్లకు

విజ్ఞప్తి



వ్యక్తిపూజతో భాగస్వాములైన పార్టీ మనకొద్దు

సంకుచిత తత్వంగల పార్టీ మనకొద్దు

దేశ స్వాతంత్ర్య సముపార్జనకొరకు ప్రాణాలొడ్డి విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ

దేశ సమైక్యత, సమగ్రత, [illegible] కొరకు తన కాయకష్టాలా పోరాడుతున్న కాంగ్రెస్ (ఐ) పార్టీ

ఇందుకూరుపేట మండల అభ్యర్థి - ఎందరికీ అందుబాటైనవారు, నిరాడంబరుడు స్వతంత్రభావాలుగల



బెజవాడ రామచంద్రారెడ్డిగారికి

హస్తం గురుపై

మన ఓటుముద్ర వేసి విజయం చేకూర్చుదాం

ఇందుకూరుపేట మండల ఇందిరా కాంగ్రెస్ అభిమానులు.





మంచి అభ్యర్థిని గెల్పించుదాం -

మండలం అభివృద్ధిచేసుకుందాం!

విద్యావంతుడు, సహృదయుడు, నిష్కళంకుడు,

అందరికీ అందుబాటైన వ్యక్తి

ప్రజాసేవాభిలాషతో రాజకీయరంగంలో

అడుగుపెట్టి ముత్తుకూరు మండల కాంగ్రెస్ (ఐ)

అభ్యర్థిగా పోటీ చేస్తున్న

వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డికి

"హస్తం" గుర్తుపై మన ఓటు ముద్ర వేసి

అఖండ విజయం చేకూర్చుదాం.



పోలింగు తేది

11-3-87

ముత్తుకూరు మండల కాంగ్రెస్(ఐ) ఎన్నికల సంఘం

"అన్న" ఆదరం లభించింది-మీ ఆశీర్వచనం అందించండి!



నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థిగా...



నేను ఓటర్లముందుకు వస్తున్నాను. జిల్లా అభివృద్ధికి పూర్తికాలం వినియోగిస్తానని, పరిపాలనలో వెంట్రుకవాసంత లోపం జరగనివ్వనని, జిల్లా ప్రజా పరిషత్‌నుంచి అవినీతి భూతాన్ని తరిమి కొడ్తానని 'అన్న' ఎన్టీ రామారావుగారికి మాట యిచ్చి, ఆయన ఆదరణ సంపాదించి ఎన్నికల సమరానికి సిద్ధమైనాను. ఈ వాగ్దానానికి ఎల్లవేళలా కట్టుబడివుంటానని మీకు మనవిచేస్తున్నాను.

జిల్లాలోని ప్రతి ఓటరునూ స్వయంగా కలవాలని ఎంత కోరికగా వున్నప్పటికీ ఎన్నికల తేది అతి సమీపంలో వున్నందువల్ల వీలు కావడంలేదు. ఈ విజ్ఞప్తినే నా వ్యక్తిగత విన్నపంగా భావించి ఓటర్లందరూ నన్నాదరించాలని, మీకు సేవచేసే భాగ్యం కల్పించాలని మరీ మరీ కోరుతున్నాను.

-దేగా నారసింహారెడ్డి

*

ఎన్నికల తేది

11-3-87



సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించప్రార్థన

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A.P.)